RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 22 జూలై 2025 మంగళవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:47

## ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు వందశాతం లక్ష్యాలను సాధించారు

### ఆపరేషన్ సిందూర్ విజయంతో ప్రపంచం దృష్టి మొత్తం మేడిన్ ఇండియా ఆయుధాలపైనే

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ




న్యూ డిల్లీ జూలై 21: ఆపరేషన్ సిందూర్ తో మన దేశ సైనికుల సత్తా ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మీడియాతో మాట్లాడారు. వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు వందశాతం లక్ష్యాలను సాధించినట్లు చెప్పారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినట్లు గుర్తు చేశారు. ఈ ఆపరేషన్‌తో మన సైనిక సామర్థ్యం, గొప్పతనం ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడుతోందన్నారు. ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం గురించి మన దేశ ఎంపీలు ప్రపంచంలోని వివిధ దేశాల్లో పర్యటించి వివరించారని మోదీ గుర్తు చేశారు.పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయంగా ఎండగట్టినట్లు చెప్పారు. తుపాకులు, బాంబులు ఉన్నా మన రాజ్యాంగం ముందు నిలబడలేకపోయాయని స్పష్టంచేశారు. ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో 'ఆపరేషన్ సిందూర్' విజయంపై వేడుక చేసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల విషయంలో రాజకీయ పార్టీలూ, ప్రతీ ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి రావడంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌లో మన జాతీయ జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం అని కొనియాడారు. ఇక రైతుల జీవనోపాధి, దేశ ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉందన్నారు.

## దళిత బంధు లబ్ధిదారుల నిధులు కలెక్టర్ల ఖాతాలో ఉన్నాయి

### యూనిట్ల అమ్మకం, కొనుగోలు చెల్లుబాటు కాదు

### -దళిత బంధు లబ్ధిదారులకు నిధుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




దళిత బంధు లబ్ధిదారు ల నిధులు కలెక్టర్ల ఖాతాలో ఉన్నాయి, ఎంచుకున్న వృత్తి, వ్యాపారాలు నిర్వహిస్తూ దశలవారీగా పొందాల్సిన నిధులను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత నిధులకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. తాను సీఎల్పీ నేతగా ఉన్నప్పుడు చింతకాని మండలాన్ని దళిత బంధు పథకం కింద పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని, దళిత బంధు లబ్ధిదారులందరికీ నిధుల పంపిణీ కొనసాగుతుందని ఎన్నికల తదుపరి తాను ప్రకటించినట్టుగా ఈరోజు చెక్కుల పంపిణీ చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. చింతకాని మండలంలో మొత్తం 3,465 మంది లబ్ధిదారులు ఉండగా వారందరికీ సంబంధించిన పూర్తి నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేసినట్టు వివరించారు. 3,465 మంది లబ్ధిదారులు చింతకాని మండలంలో ఉండగా ఇందులో 1,387 యూనిట్ల వారు విక్రయించడం, దారి మళ్ళించడం చేశారని దళిత బంధు యూనిట్లు ఇతరులు కొనుగోలు చేయడం, లబ్ధిదారులు వాటిని అమ్మడం చట్ట ప్రకారం చెల్లుబాటు కాదని తెలిపారు. దళిత బంధు యూనిట్లన్నిటిని జిల్లా అధికారులు విచారిస్తున్నారు. ప్రస్తుతం 214 మంది లబ్ధిదారుల విచారణ పూర్తి చేసి రెండో విడత నిధులు పొందేందుకు అర్హులని గుర్తించి వారికి చెక్కులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం చెక్కులు పొందిన లబ్ధిదారులు వృత్తి, వ్యాపారాలు చక్కగా నిర్వహించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. లబ్ధి పొందిన వారు చక్కగా నిర్వహించి ఆదర్శంగా నిలిస్తే మిగిలిన లబ్ధిదారులు స్ఫూర్తి పొంది అధికారులకు సహకరించి రోజున పొద్దు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. దారి తప్పిన యూనిట్ల వివరాలు ఇస్తే అధికారులు వాటిని విచారించి తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోంది

### తుది నివేదిక వచ్చాకే ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు తెలుస్తాయి

### పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో కీలక ప్రకటన



న్యూ డిల్లీ జూలై 21: గత నెల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేశారు. ప్రమాద ఘటనపై ప్రాథమిక నివేదిక వచ్చిందని.. దాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. తుది నివేదిక వచ్చాకే ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు తెలుస్తాయన్నారు. అయితే, ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సొంత అభిప్రాయాలు చెప్పడం సరికాదన్నారు.రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిబంధనల ప్రకారమే దర్యాప్తు చేపట్టాం. అంతర్జాతీయ ప్రొటోకాల్ ప్రకారమే దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోంది. ఇప్పటికే ప్రాథమిక నివేదిక వచ్చింది. తుది నివేదికలో మరిన్ని వివరాలు తెలుస్తాయి. బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నా డేటాను రిట్రీవ్ చేశాం. బ్లాక్‌బాక్స్‌ను తొలిసారి డీకోడ్ చేయగలిగాం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరకుండా చర్యలు తీసుకుంటున్నాం. విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణకు చర్యలు చేపట్టాం. సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. 90 శాతం వరకు పోస్టులు భర్తీ జరిగేలా చేస్తాం' అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.





న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లోని సిపిపి కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు రాహుల్‌గాంధీ మరియు పార్లమెంటు సభ్యులు తెలంగాణా పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

### హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

### ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ

హైదరాబాద్ జూలై 21: తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య-వాయువ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, యానం మీదుగా సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవరణం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. అలాగే, తూర్పు-పశ్చిమ ద్రోణి దక్షిణ కర్నాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 24 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వివరించింది.ఈ క్రమంలో సోమవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.ఇక ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది. బుధవారం మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. గురు, శుక్రవారాల్లో భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో బలమైన ఈదురుగాలతో కూడిన భారీ వర్షాలు పడేందుకు అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

ప్రజాబలం

22 జూలై 2025 మంగళవారం

# యథేచ్ఛగా ఉల్లంఘనలు

ప్రపంచ తత్వవేత్త కారల్ మార్క్స్ 1867 క్యాపిటల్ గ్రంథంలో ఒక అంశాన్ని నొక్కి చెప్పారు. 'పెట్టుబడిదారుల, కార్మికుల మధ్య వర్గ పోరాటమంటే పని గంటల పోరాటమే' అన్నారు. ఎప్పుడో పద్దెనిమిదవ శతాబ్దకాలంలో చెప్పిన ఆయన మాటలు రెండు వందల సంవత్సరాలు దాటినా మననం చేసుకుంటున్నామంటే నేటికీ కార్మికవర్గాన్ని పెట్టుబడిదారి సమాజం ఎంతగా దోచుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో మిత్రపక్షాల సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్లకు మరింత ఊడిగం చేసేందుకు పావులు కదుపుతున్నది. కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్స్ తెచ్చి అమలు చేయజూస్తోంది. ఓవైపు దాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం పుండుమీద కారం చల్లింది. జూలై 5న పని గంటలు 8 నుండి 10కి పెంచుతూ జీఓ నెం.282ను విడుదల చేసింది. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో పని దినానికి అనుమతించింది. బీజేపీ విధానాలకు తాము వ్యతిరేకమని నిత్యం మాట్లాడే కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో యాజమాన్యల లాభాల కోసం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరిట ఈ జీఓ తెచ్చింది. కార్మికుల శ్రమను దోచిపెట్టడంలో బీజేపీ, తమకు విధానపరంగా తేడా లేదని కాంగ్రెస్ నిరూపించింది. కేంద్రంలో 'బడా భారు' లేబర్ కోడ్‌లు తెస్తే రాష్ట్రంలో 'చోటా భారు' షాప్స్ యాక్ట్‌కు సవరణలు చేశారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో రోజుకు పది గంటల పని దినం పెంచుతూ షాప్స్‌కు మినహాయింపు ఉంటుందని జీఓలో పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 16, 17లకు సవరణలు చేస్తూ వ్యాపార సంస్థల్లో, కార్యాలయాల్లోని ఉద్యోగులంతా ఇక నుండి రోజుకు పది గంటలు పనిచేయాలి, వారానికి 48 గంటలు మించరాదని నిబంధన పెట్టారు. అలాంటప్పుడు ఆరు రోజులు రోజు పది గంటలకు ఎందుకు పెంచారు? సమాధానం లేదు. వారానికి అరవై గంటలు పని చేయిస్తారు. మూడు నెలల్లో 144 గంటలకు మించరాదని పేర్కొన్నారు. రోజులో ఆరు గంటలు పని చేస్తే అరగంట మాత్రమే విశ్రాంతి ఉంటుందట. కార్మికులు యంత్రాల మాదిరి పనిచేయాలి. ఓవర్ టైమ్ వేతనాలతో రోజుకు పన్నెండు గంటలు పెంచుకోడానికి వారానికి 72 గంటలకు అవకాశం కల్పించారు. కేంద్రం లేబర్ కోడ్‌లో కూడా ఇదే చెప్పింది. ఇన్ఫోసిస్, ఐటి అధిపతులు ఇదే కోరారు. పక్క రాష్ట్రంలోని ప్రపంచ బ్యాంకు ప్రియమైన ముఖ్యమంత్రి అన్ని కంపెనీల్లో, ఫ్యాక్టరీల్లో పది గంటలు పనిదినానికై నిర్ణయం తీసుకున్నారు. గతంలో యుపి, మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినం ప్రవేశపెట్టారు. ఇటీవల కర్నాటక, తమిళనాడులో ఇదే ప్రయత్నం చేశారు. ఇదే కోవలో రాష్ట్రంలో పనిదినం పెంచింది. తర్వాత అన్ని కంపెనీలకు వర్తించే విధంగా తీసుకువస్తారు.

రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 7,79,223 ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఈ జీఓ పరిధిలో ఉన్నాయి. ఇందులో సుమారు 24,66,360 మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ జీఓ నెం.116 (2007) ప్రకారం వేతనాలు నిర్ణయించారు. నేటికి కనీస వేతనం రూ.12,420లు మాత్రమే. 18 ఏండ్లు గడిచినా కనీస వేతనాలు సవరించలేదు. ప్రతి ఐదేండ్లకోసారి సవరించాలి. అందుకు ప్రభుత్వాలు సిద్ధపడలేదు. కానీ 365 రోజులు 24 గంటలు తెరిచి వ్యాపారం చేసుకోడానికి పది గంటల పాటు పని చేయించుకోడానికి ఆగమేఘాల మీద జీఓ ఇచ్చారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఇంత కన్నా నిదర్శనం ఏముంటుంది? అధిక పనిగంటల వల్ల కార్మికులు, ఉద్యోగులు ఎంత నష్టపోతారు? వ్యాపారులు ఎంత లాభ పడతారో పరిశీలిద్దాం! ఉదా: కార్మిక శాఖ షాప్ ఎంప్లాయిస్‌కు ఇచ్చిన జీఓ 116 ప్రకారం సగటున రూ.13వేలు కనీస వేతనం ఉంది. రోజుకు పదిగంటల చొప్పున నెలకు 26 రోజులకు గాను 260 గంటలు పని చేస్తారు. 8 గంటల చొప్పున 208 గంటలే పని చేయాలి. 52 గంటలు ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం లెక్కిస్తే చట్టం ప్రకారం మరో రూ.6,500లు ఇవ్వాలి. మొత్తం 25 లక్షల మందికి ఓవర్‌టైమ్ వేతనాలను లెక్కిస్తే నెలకు రూ.1,625 కోట్లు, ఏడాదికి రూ.19,500 కోట్లు రెండు గంటలు పని పెంచడం వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతారు, యజమానులు లాభపడతారు. పెరిగిన ధరల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకపోవడం వల్ల ఒక్క ఉద్యోగి నెలకు రూ.13వేలు ఇప్పటికే నష్టపోతున్నాడు. అవి లెక్కిస్తే 25 లక్షల మందికి ఏడాదికి మరో రూ.32,500 కోట్లు నష్టపోతున్నారు. ఇదంతా ఏడాది లెక్కనే. రాష్ట్రంలోని మొత్తం 73 షెడ్యూల్డ్ ఎంప్లారుమెంట్స్‌లో కోటి మందికి పైగా ఉన్నారు. వారందరికీ లెక్కిస్తే ఏడాదికి లక్షా 30 వేల కోట్ల రూపాయలు కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. పెట్టుబడిదారి వర్గం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వేతనాలు పెంచనివ్వడం లేదు. ఏండ్ల తరబడి వేతన సవరణ కూడా లేదు. కార్మిక శాఖ ప్రతి పాదనలపై ముఖ్యమంత్రి మంత్రులతో కమిటీ వేసి వేతనాలు ఎలా తగ్గించాలా అని ఆలో చిస్తున్నారు. పని గంటలు పెంచడానికి మాత్రం కమిటీ వేయలేదు. చర్చ కూడా జరగలేదు. గుట్టుచప్పుడు కాకుండా జీవో జారీచేశారు.

కార్మికుల శ్రమను దోచుకోవడం వల్ల పోగుపడిన పెట్టుబడి క్రమంగా గుత్త పెట్టుబడిగా మారింది. ప్రపంచీకరణ వల్ల విశ్వవ్యాప్తంగా ఫైనాన్స్ పెట్టుబడిగా విస్తరించింది. అది ఇప్పుడు దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్నది. తన ఆటంకాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నది. వాటిలో కీలకమైంది కార్మిక సంక్షేమ చట్టాల మార్పు లేదా రద్దు చేయడం. చారిత్రకంగా ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల ఎనిమిది గంటల పనిదినం సాధ్యమైంది. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 1810 రాబర్ట్ ఓవెన్‌లో 8 గంటల పనిదినం ఆలోచన రేకెత్తింది. 1817లోనే 8 గంటల పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటల వినోదం ఫార్ములా ముందుకు తెచ్చింది. ఇంగ్లాండ్‌లో కార్మికవర్గం పోరాడి 1847లో ఫ్యాక్టరీల చట్టం ద్వారా పది గంటలు చట్టబద్ధమైంది. 1866లో అంతర్జాతీయ వర్కింగ్ మెన్ అసోసియేషన్‌లో మార్క్స్ చొరవతో తీర్మానం చేసింది. 1886 అమెరికా చికాగో వీరుల త్యాగం తెలిసిందే. రష్యా విప్లవం తర్వాత ఎనిమిది గంటల పని అనేక దేశాలు సాధించుకున్నాయి. భారతదేశంలోనే 1862 హౌరా రైల్వే కార్మికుల సమ్మె 8 గంటల పని కోసం జరిగింది. 1919 ఐఎల్ఓ ఏర్పడ్డ తర్వాత అన్ని దేశాల్లో అమలు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఐఎల్ఓ మొదటి కన్వెన్షన్‌లోనే 8 గంటల పనిదినం నిర్ణయమైంది. కానీ దీన్ని మోడీ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ కూడా ఐఎల్ఓ కన్వెన్షన్ తీర్మానాన్ని ధిక్కరించి పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి బానిసత్వంలోకి నెట్టివేస్తున్నది. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు పెట్టుబడిదారుల కోసం ప్రపంచ పర్యటనలు చేస్తున్నారు. అక్కడి దేశాల పనిగంటలు పరిశీలించారా? అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, స్వీడన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్ లాంటి దేశాల్లో ఐదు రోజుల పని, రెండు రోజుల పాటు సెలవులిస్తున్నారు. వారానికి 30 గంటల నుండి నలభై గంటలలోపే అమలు చేస్తున్నారు అవసరాలకు సరిపడే వేతనాలు నిర్ణయిస్తున్నారు.కానీ మన దేశంలో పనిగంటలు పెంచుతూ చట్టాలు చేస్తున్నారు. బహుళజాతి కంపెనీలు మన దేశంలో చవకగా లభించే శ్రమశక్తి దోచుకోడానికి వస్తున్నాయి. సంపద మూటగట్టుకొని పోతున్నాయి. అందుకు పాలకవర్గాలు విధానాలను మార్పు చేసి ఏకపక్షంగా సహకరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర కార్మికవ్యతిరేక నిర్ణయాల్ని దేశంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మాత్రమే ప్రతిఘటిస్తున్నాయి. పది కార్మిక సం ఘాలు ఒక్కటై జూలై 9న 25 కోట్ల మందితో సమ్మె చేశాయి. అయినప్పటికీ పాలక వర్గాల్లో మార్పురావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికవర్గమంతా ఒక్కతాటిపైకి రావాలి. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం కోసం మరో చారిత్రక పోరాటానికి సిద్ధమవ్వాలి.

# పార్లమెంట్ తొలిరోజునే సమావేశాల్లో తీవ్ర గందరగోళం


## ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్

## స్వాతంత్ర్యం తర్వాత ఇలాంటి ఆపరేషన్ జరుగలేదన్న కేంద్రమంత్రి జేపీ నడ్డా



న్యూ డిల్లీ జూలై 21: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజునే సమావేశాల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాజ్యసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి అంశంపై ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేందుకు ప్రయత్నించారు. అయితే, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, సభా నాయకుడు జేపీ నడ్డా గట్టిగానే సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడి నిందితులను ఇంకా పట్టించుకోలేదన్నారు.అంశంపై అన్ని పార్టీలు ఐక్యంగా ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, దాడితో పాటు ఆ తర్వాత జరిగిన ఘటనలపై సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దీన్ని లెఫ్టినెంట్ గవర్నర్ స్వయంగా అంగీకరించారని గుర్తు చేశారు. అదే సమయంలో చాలామంది సీనియర్ సైనిక అధికారులు సైతం అనేక విషయాలను వెల్లడించారన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో సమాచారం ఇవ్వాలన్నారు.తన మధ్యవర్తిత్వంతోనే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 24 సార్లు చెప్పారని.. వేరే దేశానికి చెందిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దేశానికే అవమానకరమన్నారు. అనంతరం జేపీ నడ్డా మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ గురించి సహా ప్రతి అంశంపై చర్చించిస్తామని.. ప్రతి అంశాన్ని సభ టేబుల్‌పై ఉంచుతామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పటివరకు ప్రధానమంత్రి నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్‌లో జరిగినట్లుగా ఇలాంటి ఆపరేషన్ జరగలేదన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చ కోసం సభలో నోటీసు ఇచ్చారని.. ప్రభుత్వం చర్చిస్తుందని.. ప్రతి ప్రశ్నలకు సమాధానం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ - పద్మిని దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన 'కాట' దంపతులు



**అందోల్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి పెళ్లిరోజు సందర్భంగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ , సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా వారి నివాసానికి వెళ్లి, పుష్పగుచ్ఛం అందించి, ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కేరళ మాజీ సిఎం శంకరన్ అచ్యుతానందన్ కన్నుమూత

తిరువనంతపురం జూలై 21 : కేరళ రాజకీయాల్లో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ కమ్యూనిస్ట్ నేత, మాజీ సిఎం వెలిక్కకట్టు శంకరన్ అచ్యుతానందన్ కన్నుమూశారు. 101 ఏళ్ల అచ్యుతానందన్ వయస్సు భారంతో అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరారు. సోమవారం ఆయన చికిత్స పొందుతూ తుద శ్వాస విడిచారు. 1923లో జన్మించిన అచ్యుతానందన్, సిపిఐఎం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. 1940లో ఆయన కమ్యూనిస్టు పార్టీలో చేరారు. 1964లో సిపిఎం నుంచి బయటకు వచ్చారు.ఆ తర్వాత సిపిఐ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. 1985లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమితులయ్యారు. 2006 నుంచి 2011 వరకూ కేరళ ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. 2016 నుంచి ఆరోగ్య సమస్యలతో ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. రాజకీయాల్లో ఉంటూనే ఆయన పలు ఉద్యమాలు కూడా చేశారు. పున్నప్ర-వయలార్ ఉద్యమం, మునార్ భూసేకరణ, లాటరీ మాఫియాపై పోరాటం, ఫిల్మ్ పైరసీపై ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఉద్యమాల కారణంగా 5 సంవత్సరాల పాటు జైలు శిక్ష, 4.5 సంవత్సరాల పాటు అజ్ఞాతంలో ఉన్నారు.అచ్యుతానందన్ మరణంతో రాష్ట్రం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందని రాష్ట్ర రాజకీయ ప్రముఖులు అన్నారు. ఆయన మృతికి రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు

# 'రాజకీయ పోరాటాలు మీకేందుకు'- ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ, జులై 21(భారత్ సమాచార్)కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)పై సుప్రీంకోర్టు మండిపడింది. రాజకీయ పోరాటం చేయడం అధికార దుర్వినియోగం కిందకు వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టపరమైన చర్యల ద్వారా రాజకీయ పోరాటాలు చేయడానికి ప్రయత్నించినందుకు ఈడీపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. ముడా కుంభకోణం సహా మరో కేసులో విచారణ సందర్భంగా దేశ అత్యున్నత న్యాయస్థానం ఈడీపై తీవ్రంగా స్పందించింది.

'రాజకీయ యుద్ధాలు కోర్టు బయటే'

మైసూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) కుంభకోణానికి సంబంధించిన కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్?లపై జారీ చేసిన సమన్లను కర్ణాటక హైకోర్టు కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్?ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా ఈడీపై మండిపడింది. రాజకీయ యుద్ధాలు కోర్టు బయట చేసుకోవాలని తెలిపింది. అలాంటి పోరాటాలకు ఈడీని ఎందుకు వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది.దిగువ కోర్టు, కర్ణాటక హైకోర్టు ముడా స్కామ్ కేసుకు సంబంధించి ఏకకాలంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆ తీర్పును సుప్రీంకోర్టులో ఈడీ సవాల్ చేయడాన్ని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. సింగిల్ జడ్జి ట్రయల్ కోర్టు ఉత్తర్వులను సమర్థించారని ఈడీకి బాగా తెలుసన్నారు. ఎన్నికల్లో రాజకీయ యుద్ధాలు చేసుకోనివ్వండని, ఈడీని ఎందుకు వాడుతున్నారని ప్రశ్నించారు. "దురదృష్టవశాత్తూ మహారాష్ట్రలో నాకు అనుభవం ఉంది. దయచేసి మేము మాట్లాడేటట్లు ఒత్తిడి చేయవద్దు. ఒకవేళ అలాచేస్తే, మేము ఈడీ గురించి కఠిన విషయాలు చెప్పాల్సి ఉంటుంది." అని సీజేఐ జస్టిస్ బీర్ గవాయ్ వ్యాఖ్యానించారు.

ఈ క్రమంలో అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు స్పందిస్తూ తాము పిటిషన్‌ను ఉపసంహరించుకొంటామని సుప్రీంకోర్టు ధర్మాసనానికి వెల్లడించారు. ఆ తర్వాత కోర్టు ఈ పిల్?ను తిరస్కరించింది. హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జి తీసుకొన్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని స్పష్టం చేసింది.

అసలేంటి ముడా స్కామ్?

మైసూరు సమీపంలోని కెసరె గ్రామంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సతీమణి పార్వతికి 3 మూడు ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని ఆమె తన సోదరుడు మల్లికార్జునస్వామి 2010లో బహుమతిగా ఇచ్చారు. అయితే అభివృద్ధి పనుల్లో భాగంగా ముడా ఆ ల్యాండ్ స్వాధీనం చేసుకుని, పరిహారంగా 2021లో విజయనగర ప్రాంతంలో 38,283 చదరపు అడుగుల ప్లాట్లను ఇచ్చింది. కెసరెలోని భూమితో పోలిస్తే విజయనగరలో ల్యాండ్? మార్కెట్ ధర చాలా ఎక్కువ. ఈ కుంభకోణం మొత్తం విలువ రూ.3,000-రూ.4,000 కోట్ల వరకు ఉంటుంది ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. ఈ క్రమంలో సిద్ధరామయ్య భార్య పార్వతికి ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ సమన్లను కర్ణాటక హైకోర్ట్ సింగిల్ బెంచ్ జడ్జి జస్టిస్ ఎం.నాగప్రసన్న క్వాష్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఈ తీర్పును ఈడీ సుప్రీంలో అప్పీల్ చేయగా ఎదురుదెబ్బ తగిలింది. దర్యాప్తు సంస్థపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది.

మరో కేసులోనూ ఈడీకి ఎదురుదెబ్బ

మరోవైపు, కేసు దర్యాప్తు సమయంలో కక్షిదారులకు చట్టపరమైన సలహాలిచ్చే న్యాయవాదులకు విచారణ సంస్థలు సమన్లు జారీచేయడాన్ని సుమోటోగా స్వీకరించిన న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలో ఈడీ చర్యలు న్యాయవాద వృత్తిపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయని సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ ధర్మాసనానికి తెలిపారు. అలాగే అంతర్జాతీయ ఉదాహరణలను ప్రస్తావించారు. తుర్కియేలో మొత్తం బార్ అసోసియేషన్ రద్దు అయ్యిందని, చైనాలో కూడా ఇలాంటి పరిస్థితులే చూశామన్నారు. భారత్ అలాంటి దిశలో వెళ్లకూడదని, కొన్ని మార్గదర్శకాలను నిర్దేశించాలని సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని కోరారు.ఈ కేసుపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "న్యాయవాది ఇచ్చిన సలహా తప్పు అయినప్పటికీ, అతనికి ఎలా సమన్లు జారీ చేస్తారు. ఈ విషయంపై కొన్ని మార్గదర్శకాలను నిర్దేశించాలి. జోక్యాలను క్రోడీకరించడానికి కోర్టు ఒక అమికస్ క్యూరీని నియమిస్తుంది. రాబోయే వారంలో ఈ కేసును విచారిస్తుంది." అని సీజేఐ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. కాగా ఓ వ్యక్తి హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని ఎలా దాచాలని సీనియర్ న్యాయవాదులు అరవింద్ దతార్, ప్రతాప్ వేణుగోపాల్ న్యాయ సలహా కోరినట్లు ఆరోపణలు రావడంతో వారికి ఈడీ సమన్లు జారీచేసింది. ఈ క్రమంలో కోర్టు విచారణ జరిపింది.

## సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

కరీంనగర్ తి)అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి దర్ రెడ్డి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా రెండు సార్లు ఎంపి గా గెలవడమే కాకుండా నిబద్ధతకు నిలువుటద్దంగా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ఆటుపోట్లు ఎదుర్కున్నా విడిచి పెట్టకుండా పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఖర్గే అని నరేందర్ రెడ్డి కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ఖర్గే పని చేస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.ఖర్గే నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సమద్ నవాబ్,కర్ర రాజశేఖర్,జీడి రమేష్,దండి రవీందర్,దన్న సింగ్,నిహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్,షబానా మహమ్మద్, నెల్లి నరేష్, ముల్కల కవిత,చింతల కిషన్ నాగుల సతీష్ ,గంగుల దిలీప్,కాంపెల్లి కీర్తి కుమార్,కొట్టె ప్రభాకర్, మాసూమ్ ఖాన్, ఖలీల్,ఆస్తాపురం తిరుమల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జైలులో జగన్ కోటరీ

రాజమండ్రి, జూలై 21 వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అంత్యంత సన్నిహితులుగా ఉన్నవారంతా జైలు ఊచలు లెక్కపెట్టేందుకు సిద్ధంగా ఉండాల్సిందే. గత ఐదేళ్లలో జగన్ కు అనుకూలంగా ఉన్న అనేక మందిని ఇప్పటికే జైలుకు పంపారు. మద్యం స్కామ్ కేసులో ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసిన మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి తో పాటు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు తాజాగా మిధున్ రెడ్డి కూడా అరెస్ట్ అయ్యారు. అంటే జగన్ కు అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన వారు ఇదే కేసులో జైలులో ఉన్నట్లయింది. జగన్ కు అత్యంత ఆప్తులుగా గత ఐదేళ్లలో వ్యవహరించిన వారందరూ వరసగా జైలుకు వెళుతున్నారు.కేవలం మద్యం కేసు మాత్రమే కాదు.. అనేక కేసులు వరసగా వైసీపీ నేతలను చుట్టుముట్టేటట్లు కనిపిస్తున్నాయి. తర్వాత మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ శాఖ భూములను కబ్జా చేశారన్న ఆరోపణలపై అరెస్ట్ చేసే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎందుకంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరూ తొలి నుంచి వైరంతో ఉన్నవాళ్లే. కళాశాలలో చదివే నాటి నుంచి వీరి మధ్య వైరం ఉందంటారు. అదే వైరం రాజకీయాల్లోనూ కొనసాగుతూ వచ్చింది. ఇక మద్యం స్కామ్ కేసులో కాకుంటే మరొక కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇప్పటికే పలు కేసులు ఆయనపై నమోదయ్యాయి.మరొకవైపు గత ఐదేళ్ల కాలంలో సకల శాఖ మంత్రిగా వ్యవహరించారని తెలుగుదేశం పార్టీ ఆరోపించిన సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా కేసులు వదిలపెట్టవన్నది వాస్తవం. ఆయనపై కూడా కేసులు నమోదు చేయడమే కాకుండా కటకటాలు లెక్కపెట్టిస్తారన్న టాక్ బలంగా వినపడుతుంది. ఐదేళ్ల పాటు తమ పార్టీ కార్యకర్తలు, నేతలపై అక్రమ కేసులు బనాయించడంలోనూ, పోలీసు అధికారులకు డైరెక్షన్ ఇవ్వడంలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయి. సోషల్ మీడియాలోనూ ఆయన అరెస్ట్ ఎప్పుడంటూ ప్రశ్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం అయితే ఊపందుకుంది. ఈ ఏడాదిలోనే ఈ కేసులన్నీ పూర్తిచేసి కీలమైన నేతలను అరెస్ట్ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

# 2 కిలోలు 22 వేలు

కాకినాడ, జూలై 21 వర్షాకాలం వచ్చిందంటే చాలు పులసలు ఎప్పుడు వస్తాయా వేలంలో ఎంతకు దక్కించుకుంటామా అని ఎదురుచూస్తుంటారు. ఈ సీజన్ ఇదివరకే రెండు పులసలు మత్స్యకారుల వలకు పడ్డాయి. ఈ సీజన్లో ఖరీదైన పులస చేప శనివారం జాలర్ల చేతికి చిక్కడంతో వారి పంట పండింది. యానాం గోదావరిలో మత్స్యకారులకు చిక్కిన పులస వేలంపాటలో 22,000 రూపాయలు పలికింది. గోదావరికి ఎదురీదుతూ వచ్చే పులసను పుస్తెలమ్మి అయినా తినాల్సిందే అంటారు.ఒక కేజీ 800 గ్రాముల బరువు ఉన్న ఆ పులస చేపను యానాం బీచ్ లో జరిగిన వేలంపాటలో స్థానిక మహిళ పొన్నమండ రత్నం రికార్డు ధరకు దక్కించుకున్నారు. దాంతో ఈ సీజన్లో ఇప్పటివరకూ ఇద ఖరీదైన పులస చేపగా నిలిచింది. మల్లాడి ప్రసాద్ అనే మత్స్యకారుడికి ఆ పులస చేప దొరికింది. కొందరు ఆ పులసను వేలంలో దక్కించుకుని వండుకుని తింటారు. మరికొందరు పులస చేపను మరొకొంత లాభానికి ఇతరులకు విక్రయిస్తుంటారు. గత ఏడాది ఇదే మత్స్యకారుడి వలకు చిక్కిన పులస రికార్డు స్థాయిలో రూ.23 వేల ధర పలికింది. ఈ సీజన్లో తాజాగా రూ.22 వేలు పలికిన పులస ఇప్పటివరకూ ఖరీదైనదిగా చెప్పవచ్చు.ఈ ఏడాది గోదావరిలో పులస చేప దాదాపు రెండు వారాల కిందట మత్స్యకారుల వలకు చిక్కింది. అది ఈ సీజన్లో తొలి పులస చేప. కాగా, యానాం బీచ్ లో వేలం పాటలో కేవలం రూ.4 వేలు ధర పలికింది. రెండు రోజుల కిందట మరో మత్స్యకారుడి వలకు చిక్కిన పులస చేప కాస్త పరవాలేదనిపించింది. రెండో పులస చేప రూ.12 వేలు ధర పలికింది. ఈ ఏడాది పులస చేపలకు డిమాండ్ తగ్గిందా ఏంటి అని స్థానికంగా చర్చ జరుగుతున్న క్రమంలో తాజాగా రికార్డు ధర వచ్చింది. స్థానిక మహిళ రూ.22 వేలకు పులసను దక్కించుకుంది. పులస చేపను యానాంలోని రాజీవ్ బీచ్ లో వేలం వేస్తుంటారు. వేలంలో పాల్గొనేవారు ఓసారి ముందుగా పులస చేపను చూసుకుంటారు. వేలంలో పాల్గొనేవారు ఒక్కొక్కరుగా వెళ్లి పులస చేపను పరిశీలిస్తారు. అంతా ఓకే అనుకుంటే వేలంలో పాల్గొని తమకు తోచిన ధర పాడి పులస చేపను పట్టుకెళ్తారని వేలం పాట నిర్వాహకులు, స్థానికులు తెలిపారు. జులై నుంచి అక్టోబర్ వరకు పులసలు సముద్రం నుంచి గోదావరి నదిలోకి ఎదురీదుతూ వస్తాయి. ఇక్కడ గుడ్లు పెట్టి వెళ్లే క్రమంలో మత్స్యకారుల వలకు చిక్కుతుంటాయి. దాంతో మత్స్యకారులకు పులస రికార్డు రేటు పలికితే మంచిగా గిట్టుబాటు అయినట్లే.కొందరు వేరే చేపలను తెచ్చి పులస చేప అని విక్రయించాలని చూస్తుంటారు. కానీ గోదావరి ప్రజలు, స్థానికులు పులస చేప కాదని ఈజీగా గుర్తు పడతారు. విక్రయించే వారు చాలా జాగ్రత్త పడతారు.

# ఏపీకి పోర్టబుల్ ఆస్పత్రి...

విజయవాడ, జూలై 21, మన దేశంలో రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణ వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం 'భీష్మ' పేరుతో పోర్టబుల్ ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు భీష్మ యూనిట్లను కేటాయించింది. ఇది ఒక చిన్న ఆసుపత్రిలా పనిచేస్తుంది. దీని ద్వారా క్షతగాత్రులకు వెంటనే వైద్యం అందించవచ్చు. మన దేశంలో రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు నిత్య కృత్యాలు. ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రమాదాలు సంభవిస్తూనే ఉంటాయి. అయితే వెంటనే స్పందించి గాయపడిన వారికి చికిత్స అందిస్తే చాలా వరకు ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని నిపుణులు చెబుతుంటారు. కానీ మన దగ్గర అందుకు అవసరమైన సదుపాయాలు లేవు. దీంతో ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వేళ తక్షణ సాయం అందక ప్రాణ నష్టం అధికంగా సంభవిస్తుంది. అయితే ఈ సమస్య పరిష్కారినికి కేంద్రం అద్భుతమైన ఆవిష్కరణ చేసింది. అదే భీష్మ .. పోర్టబుల్ ఆస్పత్రి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఏపీకి మూడు భీష్మ యూనిట్లు కేటాయించింది. ఆ వివరాలు..విపత్తులు, ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే చికిత్స అందించే సమస్యను పరిష్కరించడానికి 'భీష్మ' అందుబాటులోకి వచ్చేసింది. ఇది ఒక పోర్టబుల్ ఆసుపత్రి. దీనిని ఆరోగ్య మైత్రి క్యూబ్ పేరుతో రక్షణ, ఆరోగ్య మంత్రిత్వ శాఖలు తయారు చేశాయి. దీని అసలు పేరు భారత్ హెల్త్ ఇనిషియేటివ్ ఫర్ సహయోగ్ హితా అండ్ మైత్రి (భీష్మ). విపత్తులు, ప్రమాదాల్లో గాయపడ్డ వారికి వెంటనే వైద్యం అందించేందుకు తయారు చేసిన భీష్మ యూనిట్లను ఏపీకి కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం గుంటూరు జిల్లాలోని మంగళగిరి ఎయిమ్స్‌కు మూడు భీష్మ యూనిట్లను కేటాయించింది.భీష్మ యూనిట్ అంటే 72 చిన్న క్యూబ్‌లతో కూడిన ఒక చిన్న ఆసుపత్రి. దీని బరువు ఒక టన్ను ఉంటుంది. దీనిని రోడ్డు మార్గంలో ఎక్కడికైనా సులువుగా తీసుకెళ్లవచ్చు. డ్రోన్లు, పారాచూట్‌లతో పాటు హెలికాప్టర్‌లో కూడా తరలించవచ్చు. 10 నిమిషాల్లోనే దీన్ని ఆసుపత్రిగా మార్చవచ్చు. భీష్మ లెవెల్-3 ట్రామా సెంటర్‌గా కూడా పనిచేస్తుంది. ఇది గోల్డెన్ అవర్‌లో ప్రాణాలను కాపాడుతుంది. అడ్వాన్స్‌డ్ ట్రామా లైఫ్ సపోర్ట్, విపత్తుల్లో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందిస్తుంది. దీనిలో టాక్టికల్ కాంబాట్ క్యాజువాల్టీ కేర్ కూడా ఉంది.ఇక ఈ భీష్మ యూనిట్ సౌర విద్యుత్తుతో నడుస్తుంది. దీనిలో వెంటిలేటర్లు, జనరేటర్లు, పరీక్షల కిట్లు, డాక్యుమెంటేషన్ టూల్స్‌తో పాటు పోర్టబుల్ ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్, ఏఈడీ, యాంటీబయాటిక్స్, ఐవీ ఫ్లూయిడ్లు, మినీ ల్యాబ్, సర్జికల్ కిట్లు, ఈసీజీ/బీపీ/ఎస్‌పీవో2 సిస్టం ఇలా చికిత్సకు అవసరమైన అన్ని యూనిట్లు ఉన్నాయి. ఇది పది నిమిషాల్లో 30కి పైగా పరీక్షల ఫలితాలను అందిస్తుంది. ఒక్కో యూనిట్‌లో 200 మందికి చికిత్స చేయవచ్చు. 20 అత్యవసర సర్జరీలు కూడా చేయవచ్చు.గుంటూరులోని ఎయిమ్స్‌కి కేంద్రం మూడు భీష్మ యూనిట్లను అందించింది. దీంతో ఎయిమ్స్‌లో వీటినిప్రదర్శించారు. విశ్రాంత ఎయిర్ మార్షల్ డాక్టర్ తన్మయ్ రాయ్, యూనిట్‌ను ఆసుపత్రిగా ఎలా మార్చవచ్చో వివరించారు. ఈ భీష్మ యూనిట్‌ను క్షతగాత్రుల పాలిట సంజీవనిగా చెబుతున్నారు.

# సర్వేల వెనుక ప్రభుత్వ పెద్దలు

నెల్లూరు,జూలై 21 , ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. అయితే ఈ ఏడాదిలోని అనేక రకాల సర్వేలు వచ్చాయి. ప్రభుత్వ పెద్దల పనితీరుపై మంచి మార్కులే పడ్డాయి. కానీ కొంతమంది ఎమ్మెల్యేల తీరు బాగా లేదంటూ సర్వేలు తేల్చి చెప్పాయి. అయితే అసంతృప్తి, వ్యతిరేకత అనే అంశాల చుట్టూ ఈ సర్వేలు కొనసాగాయి. కానీ ఏడాది పాలనలోనే ఇలా సర్వేలు చేయడం ఏపీలో ప్రత్యేకత. అయితే ఈ సర్వేల వెనుక ఎవరు ఉన్నారన్నది ఒక అనుమానం. అయితే ఈ సర్వేల వెనుక ప్రభుత్వమే ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. 2029 ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని సీఎం చంద్రబాబు పక్కగా అడుగులు వేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల నాడిని పట్టుకునేందుకు ఈ సర్వేల ద్వారా ప్రభుత్వమే ముందుకు వెళుతోందన్నది ఒక ప్రధానమైన అనుమానం. దాదాపు అన్ని సర్వేలు ప్రభుత్వ పెద్దల పనితీరు బాగుందని చెప్పడం విశేషం.ఈసారి కూటమి కట్టడంతో అద్భుత విజయం దక్కించుకున్న ఈ మూడు పార్టీలు. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. అయితే ఏపీ రాజకీయాలు ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఈసారి జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వకూడదని చంద్రబాబు, పవన్ ద్వయం భావిస్తోంది. అందుకే వరుసగా సర్వేలు చేపట్టి ప్రజల మూడ్ కు అనుగుణంగా పాలన సాగించాలని భావిస్తున్నట్లు సమాచారం. పైగా ఇది ఎమ్మెల్యేలకు హెచ్చరికల ఉంటుందని భావించి ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ఎమ్మెల్యేలకు చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని.. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. అటు తరువాత చాలామంది ఎమ్మెల్యేల పనితీరుపై అభ్యంతరాలు ఉండడంతో నేరుగా హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయినా వారి తీరులో మార్పు రాకపోవడంతో ఈ సర్వేల ద్వారా వారిని అదుపులోకి తెచ్చుకోవాలని ప్రయత్నించినట్లు సమాచారం.చాలామంది ఈసారి కొత్తవారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అటువంటి వారు ఎక్కువగా దూకుడు కనబరుస్తున్నారని ప్రచారం సాగుతోంది. రాజకీయాలకు కొత్త కావడంతో ఒత్తిడికి గురవుతున్నారని.. వారిపైనే అవినీతి ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయని తెలుస్తోంది. అందుకే వారిని సైతం అదుపులో పెట్టేందుకు ఈ కొత్తగా సర్వే పేరుతో కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు వెల్లడైనా సర్వేలు చూస్తే.. గతంలో అవి తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఫలితాలు ఇచ్చినవే. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆ పార్టీకి అనుకూలంగా పనిచేసినవి. అటువంటిది టిడిపి అధికారంలో ఉన్న పార్టీ. ఈ సమయంలో ఆ పార్టీకి వ్యతిరేకంగా సర్వేలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఏడాది పాలనలోనే అన్ని జరిగిపోవు. కానీ ఈ ఏడాది పాలనపై సర్వేలు ఇవ్వడం మాత్రం నిజంగా ఆలోచించదగ్గ విషయం. పైగా ప్రభుత్వ పెద్దల పనితీరు బాగుంది.. ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తితో ఉన్నారు.. కానీ ఎమ్మెల్యేల ప్రవర్తన పై వ్యతిరేకిస్తున్నారు. ఇలా చెబుతున్నాయి ఆ సర్వేలు. సో ఈ సర్వేల వెనుక కచ్చితంగా ప్రభుత్వ పాత్ర ఉందన్నది విశ్లేషకుల అభిప్రాయం. 2029 ఎన్నికల వరకు ఇలాంటి సర్వేలు వస్తూనే ఉంటాయి. అయితే ఇప్పుడు వచ్చిన సర్వేల ఫలితాలను చూసి వైసిపి మురిసిపోవడం లేదు. కచ్చితంగా దీని వెనుక ప్రభుత్వ పాత్ర ఉంటుందన్న అనుమానాలు ఆ పార్టీకి లేకపోలేదు. చూడాలి ఎవరి లెక్కలు వారివి..


# ఏపీకి పోర్టబుల్ ఆస్పత్రి...

విజయవాడ, జూలై 21, మన దేశంలో రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణ వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం 'భీష్మ' పేరుతో పోర్టబుల్ ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు భీష్మ యూనిట్లను కేటాయించింది. ఇది ఒక చిన్న ఆసుపత్రిలా పనిచేస్తుంది. దీని ద్వారా క్షతగాత్రులకు వెంటనే వైద్యం అందించవచ్చు. మన దేశంలో రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు నిత్య కృత్యాలు. ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రమాదాలు సంభవిస్తూనే ఉంటాయి. అయితే వెంటనే స్పందించి గాయపడిన వారికి చికిత్స అందిస్తే చాలా వరకు ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని నిపుణులు చెబుతుంటారు. కానీ మన దగ్గర అందుకు అవసరమైన సదుపాయాలు లేవు. దీంతో ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వేళ తక్షణ సాయం అందక ప్రాణ నష్టం అధికంగా సంభవిస్తుంది. అయితే ఈ సమస్య పరిష్కారినికి కేంద్రం అద్భుతమైన ఆవిష్కరణ చేసింది. అదే భీష్మ .. పోర్టబుల్ ఆస్పత్రి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఏపీకి మూడు భీష్మ యూనిట్లు కేటాయించింది. ఆ వివరాలు..విపత్తులు, ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే చికిత్స అందించే సమస్యను పరిష్కరించడానికి 'భీష్మ' అందుబాటులోకి వచ్చేసింది. ఇది ఒక పోర్టబుల్ ఆసుపత్రి. దీనిని ఆరోగ్య మైత్రి క్యూబ్ పేరుతో రక్షణ, ఆరోగ్య మంత్రిత్వ శాఖలు తయారు చేశాయి. దీని అసలు పేరు భారత్ హెల్త్ ఇనిషియేటివ్ ఫర్ సహయోగ్ హితా అండ్ మైత్రి (భీష్మ). విపత్తులు, ప్రమాదాల్లో గాయపడ్డ వారికి వెంటనే వైద్యం అందించేందుకు తయారు చేసిన భీష్మ యూనిట్లను ఏపీకి కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం గుంటూరు జిల్లాలోని మంగళగిరి ఎయిమ్స్‌కు మూడు భీష్మ యూనిట్లను కేటాయించింది.భీష్మ యూనిట్ అంటే 72 చిన్న క్యూబ్‌లతో కూడిన ఒక చిన్న ఆసుపత్రి. దీని బరువు ఒక టన్ను ఉంటుంది. దీనిని రోడ్డు మార్గంలో ఎక్కడికైనా సులువుగా తీసుకెళ్లవచ్చు. డ్రోన్లు, పారాచూట్‌లతో పాటు హెలికాప్టర్‌లో కూడా తరలించవచ్చు. 10 నిమిషాల్లోనే దీన్ని ఆసుపత్రిగా మార్చవచ్చు. భీష్మ లెవెల్-3 ట్రామా సెంటర్‌గా కూడా పనిచేస్తుంది. ఇది గోల్డెన్ అవర్‌లో ప్రాణాలను కాపాడుతుంది. అడ్వాన్స్‌డ్ ట్రామా లైఫ్ సపోర్ట్, విపత్తుల్లో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందిస్తుంది. దీనిలో టాక్టికల్ కాంబాట్ క్యాజువాల్టీ కేర్ కూడా ఉంది.ఇక ఈ భీష్మ యూనిట్ సౌర విద్యుత్తుతో నడుస్తుంది. దీనిలో వెంటిలేటర్లు, జనరేటర్లు, పరీక్షల కిట్లు, డాక్యుమెంటేషన్ టూల్స్‌తో పాటు పోర్టబుల్ ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్, ఏఈడీ, యాంటీబయాటిక్స్, ఐవీ ఫ్లూయిడ్లు, మినీ ల్యాబ్, సర్జికల్ కిట్లు, ఈసీజీ/బీపీ/ఎస్‌పీవో2 సిస్టం ఇలా చికిత్సకు అవసరమైన అన్ని యూనిట్లు ఉన్నాయి. ఇది పది నిమిషాల్లో 30కి పైగా పరీక్షల ఫలితాలను అందిస్తుంది. ఒక్కో యూనిట్‌లో 200 మందికి చికిత్స చేయవచ్చు. 20 అత్యవసర సర్జరీలు కూడా చేయవచ్చు.గుంటూరులోని ఎయిమ్స్‌కి కేంద్రం మూడు భీష్మ యూనిట్లను అందించింది. దీంతో ఎయిమ్స్‌లో వీటినిప్రదర్శించారు. విశ్రాంత ఎయిర్ మార్షల్ డాక్టర్ తన్మయ్ రాయ్, యూనిట్‌ను ఆసుపత్రిగా ఎలా మార్చవచ్చో వివరించారు. ఈ భీష్మ యూనిట్‌ను క్షతగాత్రుల పాలిట సంజీవనిగా చెబుతున్నారు.


# లోకేష్... నీ టాలెంట్ సూపర్...

ఏలూరు, జూలై 21 ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఆసక్తి చూపడంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా జరిగిన చర్చల్లో ఏపీలో సౌరశక్తి, మైక్రో ఇరిగేషన్, పర్యాటక రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు మహీంద్రా గ్రూప్ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈవీ వాహనాలు, రక్షణ, ఏరోస్పేస్ తయారీ రంగాల్లో పెట్టుబడులకు రాయితీలు ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే నారా లోకేష్.. టాప్ ఇండస్ట్రిలియస్ట్స్‌తో టచ్ లో ఉండేందుకు వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా మహింద్రా గ్రూపు తమ కంపెనీకి సంబంధించిన ఓ ప్రకటనను తెలుగులో రూపొందించింది. ఒక్క నిర్ణయం చాలు...మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండి అని ఆనంద్ మహింద్రా తన సోషల్ మీడియా అకౌంట్‌లో దాన్ని షేర్ చేశారు. ఆ ప్రకటనపై నారా లోకేష్ స్పందించారు. తెలుగు ప్రకటన చాలా నచ్చింది సార్. మీ వాహనాలకు ఏపీ పెద్ద మార్కెట్. ఏపీలో అధునాతన ఆటోమోటివ్ ఎకో సిస్టమ్, పెద్ద మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవడానికి సన్ రైజ్ స్టేట్ అయిన ఆంధ్రప్రదేశ్‌లో మహీంద్రా ప్లాంట్ ను ప్రారంభించాలని కోరారు. ఏపీకి వస్తే.. ఉన్న అవకాశాలను తెలియచేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. లోకేష్ ఆఫర్ పై ఆనంద్ మహింద్రా కూడా వెంటనే స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక అవకాశాలు ఉన్నాయని.. ఏపీ జర్నీలో తాము కూడా భాగం అవుతామన్నారు. వివిధ రంగాల్లో కలిసి పని చేసేందుకు తమ బృందాలు ఇప్పటికే చర్చలు జరుపుతున్నాయన్నారు. సోలార్, మైక్రో ఇరిగేషన్, టూరిజంవంటి రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నామన్నారు. మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది...ముందు ఏమి ఉందో చూద్దామని తెలుగులో రిప్లై ఇచ్చారు. ఈ వారంలోనే నారా లోకేష్ కర్ణాటకలో ఏరో స్పేస్ పార్క్ భూ సేకరణను అక్కడి ప్రభుత్వం రద్దు చేయడంతో వెంటనే లోకేష్ స్పందించారు. తమ వద్ద భూమి అందుబాటులో ఉందని.. రావాలని ఏరో కంపెనీలకు పిలుపునిస్తూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ వైరల్ అయింది. దీంతో కర్ణాటక పరిశ్రమల మంత్రి కూడా స్పందించాల్సి వచ్చింది. తాము భూసేకరణనుక్యాన్సిల్ చేశాం కానీ ఏరో స్పేస్ పార్క్ ని కాదన్నారు. తమ వద్ద మంచి ఎకోసిస్టం ఉందన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆనంద్ మహీంద్రా ఆసక్తి చూపడంతో..నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 'మనం కలిసి పనిచేద్దాం. ఈవీ వాహనాలు, రక్షణ, ఏరోస్పేస్ తయారీ రంగాల్లోకి మీ సంస్థను విస్తరించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే వాళ్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున రాయితీలు ఇవ్వనుంది. మీరు వీటి తయారీకి ఏపీని ఎంచుకుంటేసంతోషిస్తాం' అని లోకేష్ పేర్కొన్నారు. ఇప్పుడు వీరిద్దర మధ్య జరిగిన చిట్ చాట్ ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా ఒక్క పోస్ట్‌తో లోకేష్.. ఆనంద్ మహీంద్రాను ఒప్పించడం గ్రేట్ అంటున్నారు. ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు జనాలు.

# అమరావతిలో ఇన్ని వ్యాలీలా

విజయవాడ, జూలై 21 , అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం అయిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం మార్కెటింగ్ ఒక రేంజ్ లో చేసి పారేస్తున్నట్లే కనిపిస్తుంది. రాజధాని అమరావతి నిర్మాణ పనులు మొదటిదశకు సంబంధించినవి పూర్తి కావడానికి ఇంకా మూడేళ్ల సమయం పడుతుంది. ఇంకా రాజధాని అమరావతికి సరైన రహదారులు లేవు. అలాగే మౌలిక సదుపాయాలు లేవు. ఈ సమయంలో కార్పొరేట్ సంస్థలు, దేశంలోని దిగ్గజ పారిశ్రామిక సంస్థలు అమరాతిని ఒక రేంజ్ లో చంద్రబాబు మార్కెట్ చేస్తున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు.. అమరావతిలో ఇన్నివ్యాలీలా అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. ప్రతి సమావేశంలో చంద్రబాబు అమరావతిలో వ్యాలీలు, హబ్ లు అంటూ పెద్దయెత్తున మార్కెటింగ్ చేస్తున్నారు... తొలుత అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ అన్నారు. దీనిపై పెద్దయెత్తున ప్రచారం కూడా చేశారు. క్వాంటమ్ వ్యాలీకి సంబంధించిన పనులు కూడా ప్రారంభమయినట్లు చెప్పారు. భవిష్యత్ లో రాజధాని అమరావతి ప్రపంచంలోనే అత్యున్నతమైన ఐటీ హబ్ గా మారుతుందని, క్వాంటమ్ వ్యాలీ కోసం పేరుగాంచిన సంస్థలు ముందుకు వచ్చాయని కూడా తెలిపారు. ఇక ఇటీవల కేంద్ర క్రీడా శాఖ మంత్రిని కలిసి అంతర్జాతీయ బ్యాడ్మింటన్ హబ్ గా అమరావతిని మార్చాలని కోరారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో జల క్రీడలకు మంచి అవకాశాలున్నాయని, అందుకోసం కోరారు. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు క్రికెట్ స్టేడియాన్ని కూడా నిర్మించేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు... ఇక తాజాగా చంద్రబాబు హైడ్రోజన్ వ్యాలీని కూడా ప్రచారం చేయడం మొదలు పెట్టారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ కు ప్రాధాన్యం పెరిగిందని, దీనిపై పరిశోధనలు చేయాలని చంద్రబాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు ప్రాధాన్యత ఇస్తుందని, భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుందని అన్నారు. ఎస్ఎఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి చేసిన ఈ వ్యాఖ్యలపై వైసీపీ సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అమరావతి ఒక పెద్ద వ్యాలీ అని, అక్కడ ఇంకా ఎన్ని వ్యాలీలు తెస్తారంటూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు. మొత్తం మీద అమరావతిని ప్రపంచంలో ప్రమోట్ చేయడంలో మాత్రం చంద్రబాబు ఏ విషయంలో తగ్గడం లేదన్నది విశ్లేకుల అంచనా. మరి చంద్రబాబు కలలు సాకారమవుతాయా? లేదా? అన్నది భవిష్యత్ లో తేలనుంది.

# మళ్లీ ఆశ చిగురిస్తోందా

విశాఖపట్టణం,జూలై 21 ,ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీకి ఓటు బ్యాంకు లేదు. మోదీ చరిష్మా ఉన్నప్పటికీ స్థిరమైన ఓటు బ్యాంకు కొన్ని దశాబ్దాల నుంచి లేదు. నేటికీ ఆ ఓటు బ్యాంకు శాతం మాత్రం పెరగలేదు. టీడీపీతో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన నాడే ఏదో నాలుగైదు సీట్లువస్తాయి. ఇక్కడ పార్టీ అధ్యక్షులు మారినా.. సామాజికవర్గాల పరంగా ఎంపిక చేసినా.. ఫలితం లేదు. అనేక ప్రయోగాలు చేసిన కేంద్ర నాయకత్వం చివరకు ఆంధ్రప్రదేశ్ లో ఒంటరిగా వెళ్లలేమని డిసైడ్ అయినట్లుంది. అందుకే తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వారికి మాత్రమే కీలక పదవులను అప్పగిస్తూ వస్తుంది. ఎవరికీ విడిగా పోటీ చేసే పరిస్థితి లేదు. 2019లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి ఉద్దండులైన వారంతా ఓటమినే చవి చూశారు... ఎవరూ గెలవలేదు. కొన్ని చోట్ల అయితే డిపాజిట్లు కూడా రాలేదు. ఇప్పుడు పొత్తుతో ఎన్నికయిన పురంద్రీశ్వరి పార్లమెంటు సభ్యురాలిగా విశాఖలో ఒంటరిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. మొన్న పొత్తుతో రాజమండ్రి నుంచి గెలిచారు. విష్ణుకుమార్ రాజు 2014లో గెలిచారు. 2014 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అంతే తప్ప 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి గెలవలేకపోయారు. ఇక సోము వీర్రాజు కూడా అంతే. కన్నాలక్ష్మీనారాయణ నరసరావుపేట ఎంపీగా 2019 ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయి మొన్న టీడీపీలో చేరి సత్తెనపల్లి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇలా చాలా ఎవరిని తీసుకున్నా బీజేపీ ఒంటరిగాపోటీ చేసినప్పుడు తోలని చెప్పుకుంటున్న వారు కూడా గెలవలేకపోయారు. . అంటే బీజేపీకి ఏపీలో ఏ మాత్రం ప్రజాదరణ, ఓటు బ్యాంకు ఉందో అర్థం చేసుకోవచ్చు. నాయకత్వ లేమితో పాటు ఎవరికీ వ్యక్తిగత ఇమేజ్ లేదని, వారికి గెలిచే సత్తా లేదని రికార్డులు చెబుతున్నాయి. అందుకే బీజేపీ కేంద్ర నాయకత్వం కూడా ఈ సారి గెలిచినప్పటికీ పార్టీలో తామే కీలకం అని భావిస్తున్న వారిని పక్కన పెట్టింది. కేంద్ర మంత్రి పదవిని శ్రీనివాసరాజుకు ఇచ్చింది. రాష్ట్ర మంత్రి పదవిని సత్యకుమార్ యాదవ్ కు కేటాయించింది. రాజ్యసభ పదవిని పాక సత్యనారాయణకు ఇచ్చింది. అంటే కమలం పార్టీ నాయకుల సత్తా కేంద్ర నాయకత్వానికి అర్థమయిందనే అంటున్నారు. అందుకే పార్టీ వీరికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదని చెబుతున్నారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా పార్టీకి నమ్మకంగా ఉన్న మాధవ్ ను ఎంపిక చేసిందంటున్నారు. మొత్తం మీద కేంద్ర నాయకత్వానికి రాష్ట్ర నాయకుల మీద విశ్వాసం లేదన్నది మాత్రం అర్థమయినట్లు కనిపిస్తుంది.

# వర్మపైనే గీత భారమంతా...

పిఠాపురం, జూలై 21, పిఠాపురంవిషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచన ఏంటి? కనీసం అక్కడ వాయిస్ వినిపించేవారు లేరు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసిన వంగా గీత పెద్దగా కనిపించడం లేదు ఎందుకు? పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారు పెండ్యం దొరబాబు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఆయన జనసేనలో చేరిపోయారు. దీంతో జనసేన బలమైన శక్తిగా ఎదిగింది. ఎందుకో వంగా గీత మాత్రం పెద్దగా స్పందించడం లేదు. పార్టీ కార్యక్రమాలను తూతూ మంత్రంగా చేపట్టి వదిలేస్తున్నారు. అయితే భవిష్యత్తు కార్యాచరణ దృష్ట్యా ఆమె వెనక్కి తగ్గినట్లు ప్రచారం నడుస్తోంది.వంగా గీతాది సుదీర్ఘ రాజకీయ నేపథ్యం. ఆమె తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. ఆ పార్టీలో చురుగ్గా పనిచేశారు. తరువాత ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ సమయంలో మెగాస్టార్ కుటుంబంతో ఆమెకు మంచి సంబంధాలే నడిచాయి. వంగా గీత విషయంలో మెగా ఫ్యామిలీ కూడా చాలా సానుకూలంగా ఉంటుంది. అయితే వైసిపి హయాంలో కాకినాడ ఎంపీగా పనిచేశారు గీత. తరువాత పవన్ కళ్యాణ్ పై అనూహ్య పరిస్థితుల్లో పోటీకి నిలబడాల్సి వచ్చింది. అయితే ఆ సమయంలో సైతం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన ప్రత్యర్థి వంగా గీత మంచి మహిళ అని.. ఎప్పటికైనా ఆమె జనసేనలో చేరడం ఖాయమని తేల్చి చెప్పారు. అయితే పిఠాపురం నియోజకవర్గంలో రెండు మూడు ఘటనలు జరిగాయి. కానీ వంగా గీత పెద్దగా స్పందించలేదు.తాజాగా రాష్ట్రస్థాయిలో కూటమి ప్రభుత్వవైఫల్యాలపై ఆందోళనలు జరపాలని జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కానీ పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం ఎక్కడ ఆందోళనలు జరగలేదు. తొలి రెండు రోజులు వంగా గీత నేతృత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. కానీ 100కు మించి వైసిపి కార్యకర్తలు హాజరు కాలేదు. దీంతో ఆమె పునరాలోచనలో పడిపోయినట్లు తెలుస్తోంది. మరోవైపు గీత భవిష్యత్తు విషయంలో ఒక ఆలోచనకు వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. పిఠాపురం వర్మ విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భిన్న ప్రచారం చేస్తోంది. ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరితే సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే భవిష్యత్తులో వర్మ వైసీపీలోకి వస్తే తన పరిస్థితి ఏంటనేది గీతకు తలెత్తుతున్న అనుమానం. అందుకే పార్టీ కార్యక్రమాలను ఏదో తూతూ మంత్రంగా నిర్వహించాలన్న ఆలోచనతో ఆమె ఉన్నట్లు వైసిపి వర్గాలు చెబుతున్నాయి. అందుకే పిఠాపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉన్నా.. లేనట్టేనని ఆ పార్టీ వర్గాలే చెబుతుండడం విశేషం.ప్రస్తుతం అక్కడ జనసేన బలంగా ఉంది. వైసీపీ ఎమ్మెల్యేగా ఐదేళ్లపాటు పదవి చేపట్టిన పెండ్యం దొరబాబు తన అనుచరులు, క్యాడర్ తో జనసేనలోకి వచ్చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంప్రదాయ ఓటు బ్యాంకు కొనసాగుతూ వస్తోంది. అయితే వైసిపి ఎక్కువగా వర్మపై ఫోకస్ పెడుతుండడం.. గీత భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. అయితే మెగా ఫ్యామిలీతో ఆమెకు ఉన్న అనుబంధం దృష్ట్యా జనసేనలోకి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో పిఠాపురం నియోజకవర్గ రాజకీయాల్లో సంచలనాలు నమోదయ్యే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# అధ్యక్షా ... అనడం కోసం తాపత్రయం

## ఎన్నాళ్లీ... ఎదురుచూపులు

అనంతపురం, జూలై 21, చాలామంది తమ వారసులను రాజకీయంగా ఉన్నత పదవుల్లో చూడాలని పరితపిస్తుంటారు. కానీ కొందరే సక్సెస్ అవుతారు. తాము క్రియాశీలకంగా ఉన్నప్పుడే వారసులను రాజకీయంగా సెట్ చేయాలని ఎక్కువ మంది భావిస్తారు. కానీ కొంతమందికి అది వీలవుతుంది. చాలామంది దశాబ్దాలుగా ఎదురు చూడాల్సి వస్తుంది. అటువంటి యువ నేతలు, వారసులు ఏపీలో చాలామంది ఉన్నారు. దశాబ్దాలుగా సరైన విజయం దక్కక.. చట్టసభల్లో అడుగుపెట్టలేక రాజకీయాల్లో ఇబ్బంది పడిన వారు ఉన్నారు. అయితే ఒకసారి రాజకీయాల్లోకి రావడమే కానీ.. తిరిగి వెళ్లే పరిస్థితి ఉండదు. ఇప్పుడు కూడా చాలామంది వారసులు సరైన విజయం కోసం పరితపిస్తూనే ఉన్నారు. అటువంటి వారసుల తండ్రులు పేరు మోసిన నేతలే. కానీ క్షేత్రస్థాయిలో వారికి విజయం అందని ద్రాక్ష గానే ఉంది.తండ్రి అకాల మరణంతో రాజకీయాల్లోకి వచ్చారు కింజరాపు రామ్మోహన్ నాయుడు. అంతవరకు ఎర్రం నాయుడుకు ఒక కుమారుడు ఉన్నారని కూడా ఎవరికీ తెలియదు. కానీ చక్కటి వాగ్ధాటితో, చరిష్మ కలిగిన నేతగా ఎదిగారు రామ్మోహన్ నాయుడు. మూడుసార్లు వరుసగా ఎంపీగా గెలిచి అతి చిన్న వయసులోనే కేంద్ర పౌర విమానయాన శాఖను దక్కించుకున్నారు. నారా లోకేష్ తో పాటు చంద్రబాబు కు ఇష్టమైన యువనేతగా మారిపోయారు. అటు తరువాత అమలాపురం ఎంపీ హరీష్ కుమార్ తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చి తొలి ప్రయత్నంలో విఫలమయ్యారు. రెండో ప్రయత్నంలో ఎంపీ అయ్యారు.అయితే చాలామంది వారసులు సరైన గెలుపు కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటాలని భావిస్తున్నారు. వంగవీటి మోహన్ రంగా కుమారుడు రాధాకృష్ణ 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అటు తరువాత ఎన్నికల్లో పోటీ చేస్తూ వస్తున్నారే కానీ గెలుపు తట్టలేదు. గత రెండు ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం చిక్కలేదు. వచ్చే ఎన్నికల్లో మాత్రం పోటీ చేసి చట్టసభల్లో అడుగుపెట్టాలని గట్టి ప్రయత్నం లోనే ఉన్నారు. దేవినేని నెహ్రూ కుమారుడు అవినాష్ పరిస్థితి అలానే ఉంది. కాంగ్రెస్, టిడిపి, వైసీపీ నుంచి ఆయన చేయని ప్రయత్నం లేదు. కానీ గెలుపు బాట పట్టలేదు. వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఇప్పటినుంచి ప్రయత్నాలు చేస్తున్నారు.మరోవైపు రాయలసీమలో పరిటాల కుటుంబం నుంచి ఎదురుచూస్తున్నారు శ్రీరామ్. ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జిగా ఉండగా.. ఆయనకు మొన్నటి ఎన్నికల్లో సీటు దక్కలేదు. ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఆయన భావిస్తున్నారు. నేదురుమల్లి కుటుంబానికి సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. మాజీ ముఖ్యమంత్రి జనార్దన్ రెడ్డి కుమారుడు రామ్ కుమార్ రెడ్డి వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. వచ్చే ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇంకా మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కుమారుడు రామ్ మనోహర్ నాయుడు, తమ్మినేని సీతారాం కుమారుడు చిరంజీవి వెంకట నాగ్, అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది వారసులు గెలుపు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ వారి ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# కుబేర సినిమా స్టైల్లో బ్యాంకు దోపిడీ

నెల్లూరు, జూలై 21, నెల్లూరులో కుబేర సినిమా స్టైల్‌లో యాక్సిస్ బ్యాంకులో భారీ స్కామ్ జరిగింది. నిరుపేదలను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా చూపించి రూ.10 కోట్లకు పైగా దోపిడీకి పాల్పడ్డారు మోసగాళ్లు. రుణాల కోసం ఫేక్ కంపెనీలను సృష్టించి, నిరుపేదలకు తెలియకుండా రుణాల కోసం వారి ఆధార్ కార్డులు, సంతకాలు, వేలిముద్రలను తీసుకున్నారు.తీసుకున్న రుణం కట్టాలని బ్యాంక్ నుంచి నిరుపేదలకు నోటీసులు అందాయి. దీంతో ఆ నిరుపేదలు ఆందోళనలో ఉన్నారు. 6 నెలల క్రితం బ్యాంకు మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముత్తుకూరు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యాక్సిస్ బ్యాంక్ భారీ స్కామ్‌పై పోలీసులు లోతుగా విచారిస్తున్నారు.దీనిపై సీఐ రవి నాయక్ మాట్లాడుతూ.. 56 మంది బాధితులను గుర్తించామని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు నలుగురు నిందితులపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఈ స్కామ్‌లో మరింత మందిని విచారించాల్సి ఉందని తెలిపారు. బ్యాంకు ఉద్యోగులను సైతం విచారిస్తామని అన్నారు.

# ఈటెల పార్టీపై చర్చ షురూ...

హైదరాబాద్, జూలై 21, పేరు ప్రస్తావించకుండా భారతీయ జనతా పార్టీలో కీలక నాయకుడి మీద తీవ్రస్థాయిలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టించాయి. ఇంతకీ ఏ నాయకుడిని ఉద్దేశించి ఆయన ఆ మాటలు మాట్లాడారు? శాంతంగా ఉండే ఆయన ఎందుకు ఒక్కసారిగా ఈ స్థాయిలో స్పందించారు? నిదానంగా మాట్లాడే ఆయన ఎందుకు ఈ రేంజ్ లో మండిపడ్డారు? అనే ప్రశ్నలకు సమాధానాలను రాజకీయ విశ్లేషకులు రకరకాలుగా చెబుతున్నారు.కమలం పార్టీ నుంచి బయటికి వెళ్లడానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు సిద్ధంగా ఉన్నారని.. ఇటీవల పార్టీ అధ్యక్ష పీఠాన్ని ఆయన అధిరోహించాలని అనుకున్నారని.. చివరి నిమిషంలో అది తప్పిపోయిందని.. అందువల్లే తన రాజకీయ ప్రస్థానాన్ని మార్చుకోవాలని అనుకుంటున్నారని ఆ పత్రిక తన కథనంలో పేర్కొంది. కొత్త రాజకీయ వేదికన ఏర్పాటు చేసేందుకు ఈటెల వేగంగా అడుగులు వేస్తున్నారని.. ఆయన సన్నిహితులు బహుజన జనతా సమితి పేరుతో ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేశారని ఆ పత్రిక వివరించింది. అందువల్లే ఆయన ప్రతి వార్డ్ మెంబర్ మనవాళ్లే అంటూ సందేశం ఇచ్చినట్టు తెలుస్తోందని ఆ పత్రిక రాసిన కథనంలో స్పష్టం చేసింది. పార్టీ పెట్టాలంటూ అభిమానులు తీసుకొస్తున్నారని.. అందువల్లే ఈటెల ఫైర్ బ్రాండ్ లాగా మాట్లాడారని ఆ పత్రిక విశ్లేషించింది..” లాభనష్టాలు.. సాధ్యా సాధ్యాలను పరిశీలించిన తర్వాత.. అందరిని కలుపుకొని పోయే విధంగా ప్రణాళిక రూపొందించి.. ఈటల పార్టీ పేరును ప్రకటిస్తారని” ఆ పత్రిక తన కథనంలో వెల్లడించింది..” భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి అన్ని వివరించిన తర్వాతే కీలక ప్రకటన చేస్తారు. కొత్త పార్టీ విషయం బయటకి పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బిజెపిలో రాష్ట్రస్థాయి నేతలు కొట్టుకుంటున్నారు. అందువల్లే ఈనెల చివరిలో తాడోపేడో తేల్చుకోవడానికి ఎంపీ వర్గం సిద్ధమైందని” ఆ పత్రిక తన కథనంలో వివరించింది.వాస్తవానికి ఈటల రాజేందర్ ది పీడీఎస్ యూ నేపథ్యం. పైగా ఆయన వామపక్ష భావజాలం కలిగిన నాయకుడు. అందువల్లే ఆయన మాటలో సూటితనం కనిపిస్తుంది. భారత రాష్ట్ర సమితిలో కొనసాగినప్పుడు.. అంతకుముందు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు.. ఈటల రాజేందర్ నిక్కచ్చిగా వ్యవహరించేవారు. అందువల్లే ఆయన గులాబీ పార్టీకి ఓనర్లం అని వ్యాఖ్యానించారు. అదే ఆయనను ఆ పార్టీ నుంచి బయటికి వెళ్లేలా చేసిందని సన్నిహితులు అంటుంటారు. నాడు తన రాజకీయ గమనానికి సంబంధించి అనివార్య పరిస్థితుల్లో ఈటెల రాజేందర్ భారతీయ జనతా పార్టీలోకి వెళ్లారని.. అంతే తప్ప పార్టీ సిద్ధాంతాలు నచ్చిన కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. ఏది ఏమైనప్పటికీ పార్టీ ఏర్పాటు చేయాలని.. రాజకీయ కార్య క్షేత్రాన్ని మార్చుకోవాలని ఈటెల అనుకుంటే.. అది తెలంగాణలో మరో పరిణామానికి దారితీస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక పార్టీని నడపడం అంత సులభం కాదని.. గతంలో పార్టీలు ఏర్పాటు చేసిన వారు ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నారో ఈటలకు తెలుసని.. అందువల్లే ఆయన కొత్త పార్టీ పెట్టే ధైర్యాన్ని చేయకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# దారి తప్పుతున్న భాష వాదం

భారతదేశం బహుభాషా సంస్కృతికి నిలయం. ప్రతి భాషకు దానిదైన చరిత్ర, సంస్కృతి, అస్తిత్వం ఉన్నాయి. అయితే, కొన్ని దశాబ్దాలుగా భారతదేశంలో భాషా వివాదాలు, ముఖ్యంగా హిందీని ఇతర భాషలపై రుద్దే ప్రయత్నంపై తలెత్తుతున్న ఆందోళనలు నిత్యకృత్యంగా మారాయి.భాషా వివాదాలు భారతదేశానికి కొత్తేమీ కాదు. అయితే, దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఐక్యత, సమగ్రత అత్యవసరమైన ఈ సమయంలో భాష పేరుతో జరుగుతున్న హింస, విభేదాలు సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఒక భాషను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడం వల్ల అది సామాజిక అశాంతికి దారితీస్తుంది. భారతదేశంలో భాషా వైవిధ్యాన్ని గౌరవించడం, అన్ని మాతృభాషలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం అత్యవసరం. విద్యార్థులు తమ మాతృభాషలో ప్రాథమిక విద్యను అభ్యసించడం, ఆ తర్వాత ఇతర భాషలను నేర్చుకోవడానికి ప్రోత్సాహం అందించడం సరైన పద్ధతి. హిందీకి దానిదైన ప్రాధాన్యం ఉండవచ్చు. కానీ, అది ఇతర భాషలపై ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం చేయకూడదు. అభివృద్ధి అనేది కేవలం ఒక భాష నేర్చుకోవడం వల్ల మాత్రమే రాదు. అది విద్య, నైపుణ్యాలు, ఆర్థిక అవకాశాలు, సామాజిక సమానత్వం, మౌలిక సదుపాయాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. దేశంలోనే ధనిక రాష్ట్రమైన మహారాష్ట్రలో ప్రస్తుతం భాష, అస్తిత్వం పేరుతో జరుగుతున్న ఆందోళనలు ఈ సమస్య ఎంత లోతుగా పాతుకుపోయిందో స్పష్టం చేస్తున్నాయి. ఒకవైపు ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రంలో భాష పేరుతో హింసాత్మక సంఘటనలు జరుగుతుండడం, మరోవైపు రాజకీయ నాయకుల వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. మహారాష్ట్రలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మరాఠీని రాష్ట్ర భాషగా, ఇంగ్లిష్‌ను రెండో భాషగా, హిందీని మూడో భాషగా తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో గత ఏప్రిల్ నెల నుంచి ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఈ నిర్ణయం సమాఖ్య విధానానికి అనుగుణంగానే తీసుకున్నామని మహారాష్ట్ర ప్రభుత్వం సమర్థించుకుంది. నిజానికి, భారత విద్యావ్యవస్థకు ప్రోత్సాహం, క్రమబద్ధీకరణ లక్ష్యాలతో ప్రభుత్వం 1968లో జాతీయ విద్యావిధానాన్నిఅమల్లోకి తెచ్చింది. అవసరాన్ని బట్టి దానిని మార్పులు చేస్తోంది. ప్రస్తుతం ఆందోళనలకు కారణమైన త్రిభాషా విధానాన్ని ఐదేండ్ల కిందటే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీన్ని దశలవారీగా అమలుచేస్తున్నప్పటికీ, ఇది వివాదాస్పదంగా మారి, గతంలోనూ పలు ఆందోళనలకు దారితీసింది. మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సివిల్ సొసైటీ గ్రూపులు, భాషాభిమానులు, ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఉత్తర, మధ్య భారత రాష్ట్రాల్లో ప్రధానంగా మాట్లాడే హిందీ భాషను మహారాష్ట్ర ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడంతో మహారాష్ట్ర సహా చాలా రాష్ట్రాల్లో భాష అన్నది సున్నితమైన అంశంగా మారింది. గత ఏడాది, ఇండియా సిలికాన్ వ్యాలీగా పేరొందిన బెంగళూరులో కన్నడ భాషాభిమానులు ఆందోళనలు నిర్వహించారు. కంపెనీలు, షాపుల పేర్లను కేవలం ఇంగ్లిష్‌లోనే గాకుండా స్థానిక భాషలోనూ రాయాలనేది వారి డిమాండ్. ఈ సంఘటనలు భాషా అస్తిత్వ పోరాటాలు కేవలం మహారాష్ట్రకే పరిమితం కాదని స్పష్టం చేస్తున్నాయి. హిందీకి ప్రోత్సాహంపై అనుమానాలు. భారత్‌లో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ. హిందీని ప్రోత్సహించడానికి కొన్నేండ్లుగా వివిధ ప్రభుత్వాలు పలు చర్యలు చేపట్టాయి. ఇది స్థానిక సంస్కృతిని దెబ్బతీస్తుందనే సందేహాలు వెల్లువెత్తాయి. హిందీ భాషను సమాజంపై బలవంతంగా రుద్దుతున్నారనే ఆరోపణలు రావడానికి అనేక కారణాలున్నాయి. మొదటగా, జాతీయ భాష అనే నినాదం. రాజ్యాంగం ప్రకారం భారతదేశానికి జాతీయ భాష అంటూ ఏదీ లేదు. హిందీ కేవలం అధికార భాష మాత్రమే. అయినప్పటికీ, హిందీని జాతీయ భాషగా ప్రచారం చేయాలనే తపన హిందీయేతర రాష్ట్రాలలో ఆందోళన కలిగిస్తోంది. ‘ఒకే దేశం – ఒకే భాష’. ప్రభుత్వ విధానాలు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, రైల్వేలు వంటి వాటిలో హిందీ వినియోగాన్ని పెంచడం, హిందీలో శిక్షణను తప్పనిసరి చేయడం, ఉద్యోగాలలో హిందీ పరిజ్ఞానానికి ప్రాధాన్యం ఇవ్వడం వంటి చర్యలు హిందీయేతర ప్రజలకు అసమానతలకు దారితీస్తాయని భావిస్తున్నారు. మూడోది, రాజకీయ ప్రకటనలు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ తరహా ఆందోళనలు పెరిగాయి. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని బీజేపీకి చెందిన నాయకులు తరచుగా హిందీకి ప్రాధాన్యాన్ని ఇస్తూ చేస్తున్న వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్నాయి. ‘ఒకే దేశం – ఒకే భాష’ అనే నినాదం భారతదేశ వైవిధ్యాన్ని విస్మరిస్తుందనే విమర్శ ఉంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాషను ‘పెద్దమ్మ భాష’గా అభివర్ణించడం తీవ్ర చర్చకు దారితీసింది. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడానికి కొన్ని కారణాలు ఉండవచ్చు. జాతీయ సమగ్రత దృక్పథం దీని వెనుక ఒక కారణం. భారతదేశంలో ఎక్కువ మంది ప్రజలు మాట్లాడే భాష హిందీ కాబట్టి, దేశవ్యాప్తంగా కమ్యూనికేషన్ కోసం హిందీ అవసరమని ఆయన భావించి ఉండవచ్చు. ‘పెద్దమ్మ భాష’అనే పదం భాషకు ఒక గౌరవాన్ని ఆపాదించాలనే ప్రయత్నంగా కనిపించినప్పటికీ, అది ఇతర మాతృభాషల ప్రాముఖ్యాన్ని తగ్గించి చూసేవిధంగా ఉంది. మరాఠీ మాట్లాడనివారిపై దాడులు. ఏప్రిల్ నెలలో థానే జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలపై మరాఠీలోనే మాట్లాడాలని పట్టుబట్టిన వ్యక్తి దాడికి పాల్పడటం, ముంబయిలో ఒక సెక్యూరిటీ గార్డుకు మరాఠీ తెలియదన్నందుకు స్థానిక ప్రతిపక్ష పార్టీ మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) కార్యకర్తలు కొట్టారని ఆరోపించడం, మే నెలలో ఓ డెలివరీ ఏజెంట్ మరాఠీలో మాట్లాడలేదని ముంబయిలో ఓ జంట డబ్బులు చెల్లించడానికి నిరాకరించడం, తాజాగా మరాఠీలో మాట్లాడలేదని గత వారం ఓ దుకాణ యజమానిపై ఎంఎన్ఎస్ కార్యకర్తలుగా భావిస్తున్న కొంతమంది దాడి చేయడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఆందోళనలు, తదనంతర పరిణామాలతో సామాజిక విభజనలు పెరిగాయి. అదే సమయంలో దాదాపు రెండు దశాబ్దాలుగా రాజకీయ వైరం నెరపిన ఇద్దరు నాయకులు తమ విభేదాలను పక్కనబెట్టి కలిసిపోయారు. వారిలో ఒకరు బాల్ థాకరే కుమారుడు కాగా, మరొకరు ఆయన సోదరుడి కొడుకు. స్థానిక ప్రతిపక్షం శివసేన (యూబీటీ) అధిపతి ఉద్ధవ్ థాకరే, ఎంఎన్ఎస్ పార్టీ నాయకుడు రాజ్ థాకరే హిందీ అమలును వ్యతిరేకిస్తూ గత వారం సంయుక్తంగా ర్యాలీ నిర్వహించడం ఈ భాషా రాజకీయాల తీవ్రతను తెలియజేస్తుంది. భాషా వైవిధ్యాన్ని గౌరవించాలి. పవన్ కల్యాణ్ వంటి నాయకులు భాషా విషయాలపై వ్యాఖ్యలు చేసేటప్పుడు, దాని సామాజిక, రాజకీయ, సాంస్కృతిక కోణాలను పూర్తిగా అవగాహన చేసుకొని మాట్లాడాల్సిన బాధ్యత ఉంది. భాషను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం మానేసి, భాషా వైవిధ్యాన్ని దేశ సంపదగా పరిగణించినప్పుడు మాత్రమే భారతదేశం నిజమైన ఐక్యతను, సమగ్రతను, సుస్థిరాభివృద్ధిని సాధించగలదు. త్రిభాషావిధానంపై మహారాష్ట్ర వెనకడుగు. త్రిభాషా విధానంపై మహారాష్ట్రలో ఉద్రిక్తతలు అధికమవ్వడంతో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం వెనకడుగు వేసింది. తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ఈ త్రిభాషా విధానంపై పునఃపరిశీలనకు ఒక కమిటీని నియమించింది. కానీ, వివాదం ఇంకా సద్దుమణగలేదు. దేశంలోనే అత్యంత ధనిక నగరపాలక సంస్థ ముంబయి సిటీ సహా మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికలు చాలాకాలంగా వాయిదాపడుతూ వచ్చాయి. వాటి నిర్వహణకు సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ భాషాపరమైన వివాదం రేగి, అధికార కూటమికి, ప్రతిపక్ష పార్టీలకు మధ్య రాజకీయ వేడిని రాజేసింది.

పొలిటికల్ గేమ్స్ ఆడుతున్నారంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ భాషా వివాదం కేవలం రాజకీయ ప్రకటనలకే పరిమితం కాలేదు, హింసాత్మక సంఘటనలకు కూడా దారితీసింది. మరాఠీ మాట్లాడనివారిపై, మరాఠీయేతరులపై దాడులు జరుగుతున్నాయి.

# అకీరానందన్ కటౌట్

బెంగళూరు, జూలై 21, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరో గా నటించిన ‘హరి హర వీరమల్లు’చిత్రం మరో 3 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా అభిమానులు రెండు తెలుగు రాష్ట్రాల్లో కోలాహలం చేయడం మొదలు పెట్టేశారు. థియేటర్స్ బయట కటౌట్స్, బ్యానర్స్, బ్యాండ్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. సాధారణంగా ఇలాంటివి సినిమా విడుదల రోజు చేస్తుంటారు. కానీ ఇక్కడ మాత్రం నాలుగు రోజుల ముందే మొదలు పెట్టేశారు. ఎంతైనా పవన్ కళ్యాణ్ సినిమా వచ్చి మూడేళ్లు దాటింది. అభిమానుల్లో ఆ మాత్రం ఆకలి ఉండడం సహజమే. బెంగళూరు లో ఈరోజు పవన్ కళ్యాణ్ అభిమానులు సంధ్య థియేటర్ వద్ద చేసిన హంగామాకు సమందించిన వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియా లో సెన్సేషనల్ టాపిక్ గా మారింది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 12 కటౌట్స్ ని థియేటర్ వద్ద ఏర్పాటు చేశారు.అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తనయుడు అకిరా నందన్ కి సంబందించిన కటౌట్ ని కూడా లాంచ్ చేశారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యింది. అకిరా నందన్ ఈమధ్య కాలం లో సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాడు. ఒకప్పుడు కెమెరా ముందుకు రావడానికే భయపడే అకిరా నందన్, ఇప్పుడు తన తండ్రితో కలిసి జాలీగా తిరుగేస్తున్నాడు. ఆయనకు సంబంధించిన లేటెస్ట్ ఫోటోలలో ఒకటి ఎంచుకొని ఈ కటౌట్ ని లాంచ్ చేశారు. దీనికి ఆడియన్స్ నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆ వీడియో ని మీరు కూడా క్రింద చూసేయండి. అదే విధంగా విజయవాడ లో కూడా అభిమానులు కటౌట్ ని లాంచ్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇది కూడా ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. కటౌట్ లాంచ్ ఈవెంట్ కి అంత మంది అభిమానులు రావడం ఏంటి బాబోయ్ అని ఆశ్చర్యపోయారు.ఇప్పుడే ఇలా ఉందంటే ఇక విడుదల రోజు ఎలా ఉంటుందో. పైగా పైడ్ ప్రీమియర్ షోస్ కూడా ఉన్నాయి. రాబోయే రోజులు మొత్తం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ హంగామా ఆన్లైన్ లో ఆఫ్ లైన్ లో నాన్ స్టాప్ గా చూడబోతున్నాం అన్నమాట. ఆరేళ్ళ తర్వాత వస్తున్న సినిమా కావడం తో ఈ చిత్రం పై మామూలు ఆడియన్స్ లో కావాల్సినంత హైప్ జనరేట్ అవ్వలేదు అనేది వాస్తవం. కానీ రేపు హైదరాబాద్ శిల్ప కళా వేదికలో జరగబోయే ప్రీ రిలీజ్ ఈవెంట్ మాత్రం ఒక రేంజ్ లో హైప్ ని జనరల్ ఆడియన్స్ లో క్రియేట్ చేస్తుందని, అభిమానులు కంగారు పడాల్సిన అవసరమే లేదని అంటున్నారు. అంతే కాదు మూవీ టీం తరుపున రేపు ఒక మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి పవన్ కళ్యాణ్ కూడా హాజరు కాబోతున్నాడట.

### కళావైభవాన్ని చాటిన అల్ఫోర్స్ “నయా” సాంస్కృతిక కార్యక్రమాలు

కరీంనగర్, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి ప్రణాళికలను రూపొందించాలని వాటిలో పాల్గొనేందుకు సహకారం అందించడమే కాకుండా తగిన ప్రోత్సహకాలను ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. దేశరాజపల్లెలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో “నయా” పేరుతో ఏర్పాటు చేసినటువంటి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాల మరియు వావిలాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ప్రారంభానికి ముందు ఆయన సరస్వతి మాత చిత్రపటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగాన రేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కళావైభవాన్ని చాటి చెప్పాలని , కళల పరిరక్షణకై సమయం కేటాయించాలని విద్యార్థులకు తెలియపరచాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రారంభం నాటి నుండి చక్కటి ప్రణాళికల ద్వారా వ్యూహాత్మకంగా, సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నిర్వచనంగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు.కార్యక్రమంలో భాగంగా వార్షిక ప్రణాళిక భాగంగా నిర్వహించినటువంటి పలు పోటీ పరీక్షలలో, ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు– ప్రధానంగా విద్యార్థి జీవితం విలువైనది రా ! నాటిక మంత్రముగ్ధులను చేసింది.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# టెక్నాలజీతో నెంబర్ వన్ గా మారిన అహ్మదాబాద్ సిటీ

గాంధీనగర్, జూలై 21,గుజరాత్‌లోని అహ్మదాబాద్ దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవతరించింది. స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో నిలిచింది. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ, వ్యర్థాల ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆ నగరం అనేక చర్యలు తీసుకుంటోంది. వరదలను నివారించడానికి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ, రియల్ టైమ్ పర్యవేక్షణ చేస్తోంది. అయితే హైదరాబాద్‌ను మాత్రం వరదల సమస్య పట్టిపీడిస్తోంది. జాతి పిత మహాత్మా గాంధీ పరిశుభ్రతకు చాలా ప్రాధాన్యత ఇచ్చేవారు. పొలిటికల్ ఫ్రీడమ్ కంటే పరిశుభ్రతే ముఖ్యం అని ఆయన చెప్పారు. పారిశుద్ధ్యం లేకుండా కేవలం రాజకీయ శక్తి ఏం చేయలేదని అన్నారు. అయితే మహాత్ముని మాటలే అక్షరాలా పాటిస్తూ..దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవతరించింది గుజరాత్‌లోని అహ్మదాబాద్. పది లక్షల కన్నా జనాభా ఎక్కువ ఉన్న పెద్ద నాగరాల్లోకెల్లా.. క్లీనెస్ట్ సిటీగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లు ప్రారంభమైనప్పటి నుంచి.. తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకుంటూ వస్తోందీ సిటీ.పరిశుభ్రత విషయంలో మేటిగా ఉన్నా.. ఈ నగరాన్ని వరదలు వేధిస్తున్నాయి. ఇప్పుడు ఈ నగరం ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌పై ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి అహ్మదాబాద్ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ఎలా అమలు చేస్తున్నారు? వరదల నివారణకు అహ్మదాబాద్ ఏం చేస్తోంది? చిన్న వర్షానికే రోడ్లు నదులుగా మారే హైదరాబాద్.. దాన్నుంచి ఏం నేర్చుకోవచ్చు అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 జాబితాలో టాప్‌లో నిలిచిన అహ్మదాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డు బహూకరించారు. భోపాల్, లఖ్‌నవూ.. తర్వాతి స్థానంలో ఉన్నాయి. ఇక ఇండోర్, సూరత్, నవీ ముంబై వంటి సిటీలు సూపర్ స్వచ్ఛ్ లీగ్ గ్రూప్‌లోకి వెళ్లగా.. హైదరాబాద్ ఆరో స్థానంలో నిలిచింది. కంటోన్మెంట్ బోర్డు ర్యాంకుల్లో.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు తొలి స్థానంలో నిలిచి రికార్డు క్రియేట్ చేసింది. అయితే ఈ లిస్ట్‌లో అహ్మదాబాద్‌కు మొదటి స్థానం ఊరికే రాలేదు. దాని కోసం అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చాలా శ్రమించింది. అనేక చర్యలు చిత్తశుద్ధితో అమలు చేసింది.అహ్మదాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రతిరోజు 20 లక్షల గృహాలు, 5 లక్షల కమర్షియల్ ప్రాపర్టీల నుంచి చెత్త సేకరిస్తోంది. ఇందుకోసం జీపీఎస్ ఉన్న 1,850 పైగా వాహనాలు ఉపయోగిస్తోంది. 4800 మంది రాత్రి రోడ్లు ఊడ్చే పారిశుద్ధ్య కార్మికులతో సహా మొత్తం 9000 మంది, 56 మెకానికల్ రోడ్ స్వీపింగ్ మెషీన్లు ప్రతిరోజు 1500 కిలో మీటర్ల రోడ్లను ఊడుస్తున్నాయి. నగరంలో 43,000 పాయింట్లను గుర్తించి.. టార్గెటెడ్ మెయింటెనెన్స్ చేస్తున్నారు.తెలంగాణలో ఇంతకుముందు చేసినట్లే తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారు. రెడ్యూస్, రీ-యూజ్, రీసైకిల్ అనే ఖీఖీఖీ సూత్రాల ఆధారంగా చెత్త నిర్వహణ చేస్తున్నారు. నగర సాలిడ్ వేస్ట్‌ను 100 శాతం ప్రాసెస్ చేస్తున్నారు. 'మై థైలీ' (పాత దుస్తుల నుంచి క్యారీ బ్యాగ్‌లు తయారు చేయడం) వంటి వాటిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నారు.రెగ్యులర్‌గా మెయింటేన్ చేసే పబ్లిక్ టాయిలెట్లను నగరవ్యాప్తంగా ఏర్పాటు చేశారు. 250 పైగా టాయిలెట్లను రెనోవేట్ చేశారు. మహిళల కోసం పింక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. చెత్త కుండీలను ఏర్పాటు చేశారు. డ్రైనేజీ, పైపులైన్ వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేశారు. వేస్ట్ టూ ఆర్ట్ అనే ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.పిరానా డంప్‌యార్డ్‌లో పేరుకుపోయిన 12.5 మిలియన్ మెట్రిక్ టన్నుల చెత్తను మొత్తం ప్రాసెస్ చేశారు. బయోరీమీడియేషన్ పద్ధతిలో తొలగించి.. దాన్ని రెఫ్యూజ్ డెరైవ్డ్ ఫ్యూయెల్ - రీసైకిల్ చేయలేని సాలిడ్ వేస్ట్‌ను ప్రాసెస్ చేస్తే వచ్చే ఇంధనం), ఇనర్ట్ మెటీరియల్‌గా (సాధారణ పరిస్థితుల్లో ఇతర పదార్థాలతో రియాక్షన్ కానివి, మట్టిలో అంత త్వరగా కలిసిపోనివి) మార్చారు.రోజుకు 1,000 మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్.. 15 మెగా వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తోంది. ఇక పొడి చెత్తను నిర్వహించేందుకు 9 మెటీరియల్ రికవరీ ప్లాంట్లను మహిళను ఆపరేట్ చేస్తున్నారు.నగరంలోని గోడలపై అందమైన కళారూపాలను వేస్తున్నారు. అలాగే చారిత్రక వారసత్వ కట్టడాలు, ప్రాంతాల వద్ద, పబ్లిక్ ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు చేపడుతున్నారు.పరిశుభ్రత నిబంధనలు పాటించని వారికి జరిమానాలతో బుద్ధి చెబుతోంది అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఇప్పటివరకు ఫైన్ల రూపంలో రూ.12 కోట్లు వసూలు చేసిందంటేనే.. ఎంత పకడ్బందీగా నిబంధనలు అమలు చేస్తోందో తెలుసుకోవచ్చు.చెత్త నిర్వహణ సమర్థంగా చేయడానికి ఏఎంసీ టెక్నాలజీని ఉపయోగించుకుంటోంది. చెత్త కుండీలు, చెత్త సేకరించే వాహనాలకు జీపీఎస్, రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ట్యాగ్‌లు జతచేశారు. దీని ద్వారా వేస్ట్ కలెక్షన్ రూట్లు, వాహనాల కదలికలు, చెత్త నిర్వహణ సమర్థతను.. సెంట్రల్ కంట్రోల్ రూమ్‌తో పర్యవేక్షిస్తున్నారు. ఇక చెత్త సేకరణ, ట్రాన్స్‌పోర్టేషన్‌ను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టర్లకు సరైన సమయంలో ఏఎంసీ పేమెంట్లు చేస్తోందని తెలుస్తోంది. దానివల్ల జవాబుదారీ తనం ఉంటోందని సమాచారం. ప్రజల ఫిర్యాదులను కూడా ట్రాక్ చేసి, పరిష్కరిస్తున్నారు.స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో వరదల నిర్వహణను కూడా పరోక్షంగా పరిగణలోకి తీసుకుంటారు. అర్బన్ వాటర్, సానిటేషన్ మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేవా అని కూడా లెక్కిస్తారు. అయితే వరదలను నియంత్రించడంలో అహ్మదాబాద్ కూడా చాలా సవాళ్లు ఎదుర్కొంటోంది. నగరంలో మూడింట్లో ఒకవంతు మాత్రమే డ్రైనేజీ నెట్వర్క్ ఉంది. కానీ, హైదరాబాద్‌తో పోలిస్తే అహ్మదాబాద్ మెరుగైన చర్యలు తీసుకుంటోంది.ఆ 14 గ్రామాల్లో ఇద్దరు సర్పంచ్‌లు, రెండు రాష్ట్రాల స్కీమ్‌లు.. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య పంచాయితీ తెగేదెలా? ప్రజల కోరిక ఏంటి?వరదలను అంచనా వేయడానికి 25 ఆటోమెటిక్ రెయిన్ గేజ్‌లను అహ్మదాబాద్ మోహరించింది. 19 కంట్రోల్ రూమ్‌లు, 2500 సీసీటీవీ కెమెరాలతో రియల్‌టైమ్ పర్యవేక్షణ, ప్రతిస్పందనలను చూసుకుంటోంది. నగరవ్యాప్తంగా ఇంకుడు గుంతలను నిర్మిస్తోంది. దీనివల్ల వరద రిస్క్ తగ్గడమే కాకుండా భూగర్భ జలాలు కూడా పెరుగుతాయి. ఇక లొకేషన్ స్పెసిఫిక్ వరద నిర్వహణ మోడల్స్ అభివృద్ధి చేయడానికి ఐఐటీ గాంధీనగర్, యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది.మరోవైపు, హైదరాబాద్‌లోనూ వరద సమస్య తీవ్రంగా ఉంది. చిన్న వర్షం పడితేనే రోడ్లు జలమయం అవుతున్నాయి. గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో కూడా రోడ్లు నదుల్లా మారాయి. నాలాలు, చెరువులు ఆక్రమణకు గురవడం, సరైన డ్రైనేజీ నిర్వహణ లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. చిన్న వర్షానికే రోడ్లపై పొంగిపొర్లే డ్రైనీజీలు చూస్తే.. సిటీ డ్రైనేజీ వ్యవస్థ ఏ తీరున ఉందో చెబుతోంది. రోడ్లే కాదు, ఆఖరికి ఫ్లైఓవర్లు కూడా నదుల్ని తలపిస్తున్నాయంటే.. వరద నిర్వహణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న అర్బన్ ప్రాంతాలు పరిశుభ్రతతో పాటు వరద నిర్వహణపై కూడా శ్రద్ధ పెట్టాలి. ఇక దాదాపు 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన అహ్మదాబాద్, హైదరాబాద్ లాంటి నగరాలు మరింత దృష్టి సారించాలి. పరిశుభ్రత, వరద నిర్వహణ వంటి విషయాల్లో అహ్మదాబాద్, సూరత్, ఇండోర్ వంటి నగరాలు తీసుకుంటున్న చర్యలను అధ్యయనం చేసి.. వాటిని హైదరాబాద్‌కు ఉపయోగపడేలా మలచుకోవాలి. అప్పుడే సుందర, సురక్షిత భాగ్యనగరం సాకారం అవుతుంది.

## రేవంత్ కామెంట్స్ పై గుర్రు.. గుర్రు



హైదరాబాద్, జూలై 21, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామెంట్స్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకంగా కలకలం రేపుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ పదేళ్ల వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా తానే పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉంటానంటూ చెప్పడంపై కాంగ్రెస్ లో విభిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అయితే కొందరు బయటపడుతుండగా, మరికొందరు మాత్రం లోలోపల ఈ వ్యాఖ్యలపై మండిపడుతున్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి ఎవరు అన్నది నిర్ణయించాల్సింది హైకమాండ్ మాత్రమే. హైకమాండ్ నిర్ణయం మేరకే ఎమ్మెల్యేలు ఎన్నికలు జరిగిన తర్వాత శాసనసభ పక్ష నేతగా ఎన్నుకుంటారు. కాని అందుకు విరుద్ధంగా మాట్లాడటం కొందరు తప్పుపడుతుండగా, ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకు మాట్లాడటంలో తప్పేమిటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే తాను మాత్రం పదేళ్ల కాలం పాటు ముఖ్యమంత్రిగా ఉంటానంటూ రేవంత్ రెడ్డి చెప్పడాన్ని కొందరు తీవ్రంగా తప్పుపడుతున్నారు. సీనియర్ నేతలు కూడా ఈ వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. బయటపడింది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రమే కావచ్చు. రాజగోపాల్ రెడ్డి అంటే ఒకింత అసంతృప్తిగా ఉన్నారు. నిజానికి రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ మంత్రులు కొందరు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడి చివరకు అధిష్టానం నిర్ణయంతో మంత్రులుగా మారారు. గతంలో పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన వారు కొందరయితే... సామాజికవర్గం కోణంలోనూ మరికొందరు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి పదవి అదృష్టం కొద్దీ వరిస్తుంది. అంతే తప్ప అది శాశ్వతం అని భావించకూడదని సీనియర్ నేతలు కూడా చెబుతున్నారు. సీఎంలను మార్చే సంప్రదాయం... గతంలో ఇలా తామే ముఖ్యమంత్రి అనుకున్న వారు సయితం కనీసం మంత్రి పదవిని కూడా దక్కించుకోలేకపోయారన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తనపై తనకున్న విశ్వాసంతో ఆ మాట అని ఉండవచ్చు. ఇటీవల కాలంలో రాహుల్ జమానాలో ముఖ్యమంత్రులను అంతతేలిగ్గా మార్చే సంప్రదాయానికి కాంగ్రెస్ తెరదించింది. గతంలో మాదిరిగా సీఎంలను వెంట వెంటనే మార్చే సంస్కృతి లేదు. కర్ణాటకలో సిద్ధరామయ్యను చూసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండవచ్చు అన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. డీకే శివకుమార్ వంటి బలమైన నేత పోటీపడినా చివరకు సిద్ధరామయ్యనే కర్ణాటక సీఎంగా మరోసారి కొనసాగించడాన్ని రేవంత్ సన్నిహితులు గుర్తు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అత్యధికంగా ఉన్నారు. ఇటీవల కాలంలో బీసీ ముఖ్యమంత్రి అంటూ నినాదం ఎక్కువయింది. గత ఎన్నికల్లోనే బీజేపీ బీసీ సీఎం నినాదాన్ని అందుకుంది. అయితే తెలంగాణలో రెడ్ల సామాజికవర్గం పెత్తనంతో పాటు పార్టీని గెలిపించే సత్తాతో పాటు అధికారాన్ని తెచ్చిపెట్టే వర్గంగా ముద్రపడింది. అందుకే రేవంత్ రెడ్డి తరుపున నేతలు ఆయన చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని? ప్రత్యర్థులను బలంగా ఎదుర్కొనడంలోనూ, వారికి ధీటుగా కౌంటర్లు ఇవ్వడంలో ముందుండే రేవంత్ నాయకత్వం వల్లనే పార్టీ అధికారంలోకి వచ్చిందంటున్నారు. అదే సమయంలో అంత మాత్రాన జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకునే ప్రయత్నం చేయడమేంటని సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరహా రాజకీయాలు చేయాలని రేవంత్ ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారని కూడా మరికొందరు అంటున్నారు. మొత్తం మీద రేవంత్ తాజా వ్యాఖ్యలను పార్టీలో కొందరు నేతలు హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తుంది.

## రింగ్ రైలు డీపీఆర్ రెడీ

హైదరాబాద్, జూలై 21, తెలంగాణలో ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ ఖరారైంది. 392 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ.12,070 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. దక్షిణ మధ్య రైల్వే దీన్ని 8 జిల్లాలు, 14 మండలాల పరిధిలో చేపట్టనుంది, ఇందులో 26 కొత్త రైల్వే స్టేషన్లు ఉంటాయి. ఆరు చోట్ల రైల్ ఓవర్ రైల్ వంతెనలు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధికి, రవాణా మెరుగుదలకు కీలకం కానుంది.తెలంగాణలో ప్రతిష్టాత్మక ఔటర్ రింగ్ రైలు (హైదరాబాద్ రీజినల్ రింగు రైల్) ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ ఖరారైంది. 392 కిలోమీటర్ల పొడవునా సాగే ఈ ప్రాజెక్టుకు రూ.12,070 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. దక్షిణ మధ్య రైల్వే ఈ ప్రాజెక్టును రాష్ట్రంలోని 8 జిల్లాలు, 14 మండలాల పరిధిలో చేపట్టాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ మార్గంలో 26 కొత్త రైల్వే స్టేషన్లు రానున్నాయిముందుగా 508 కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, గనుల మంత్రి కిషన్‌రెడ్డి సూచనల మేరకు 392 కిలోమీటర్లకు తగ్గించారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా ఉండేలా ఈ అలైన్‌మెంట్‌ను ఎంపిక చేశారు. ఆర్ఆర్ఆర్‌కు 3-5 కి.మీ. దూరంలో ఉంటుంది, రెండు చోట్ల మాత్రం 11 కి.మీ. దూరం ఉండనుంది. దూరం తగ్గినా.. అభివృద్ధికి అధిక అవకాశాలున్న ప్రాంతాలకు దగ్గరగా ఈ మార్గం రానుండటం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఈ 392 కిలోమీటర్ల రింగ్ రైలు ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు రైల్వే బోర్డుకు పంపించడానికి సిద్ధమవుతున్నారు.ఈ ప్రాజెక్టులో ఆరు చోట్ల రైల్ ఓవర్ రైల్ వంతెనలు నిర్మించనున్నారు. అంటే పాత రైలు మార్గాలపై కొత్త లైన్‌ను ఎత్తుగా, ఫ్లైఓవర్‌లో నిర్మిస్తారు. ఈ ప్రాంతాలుగా మాసాయిపేట, గుళ్లగూడ, బూర్గుల, వలిగొండ, వంగపల్లి, గజ్వేల్‌లను ప్రతిపాదించారు. ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టుతో పరిసర ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుంది. ఈ రింగ్ రైలు మార్గాన్ని దగ్గరలోకి తీసుకురావడంతో రోడ్డు, రైలు మార్గంతో కూడిన రవాణా ఆధారిత అభివృద్ధి జోరందుకుంటుంది. ఈ ప్రాజెక్టుతో ఆయా రైల్వే స్టేషన్ల నుంచి నగరానికి బస్సులు, మెట్రో రైలు వంటి రవాణా సేవలతో మల్టీమోడల్ కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఈ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఔటర్ రింగ్ రైలు వెళ్లే జిల్లాలు: మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి-భువనగిరి, సిద్దిపేట.

అలైన్‌మెంట్ మార్గం: ఆలేరు, వలిగొండ, గుళ్లగూడ, మాసాయిపేట, గజ్వేల్ మీదుగా ఈ రింగ్ రైలు మార్గం అలైన్‌మెంట్ ఖరారు చేయబడింది.

## ఆకాశంలోనే కాదు..అవినీతిలోనూ... అతివలు.

హైదరాబాద్, జూలై 21, ఎవరు ఏమైనా అనుకోని.. చేయి తడిపితేనే పని"ఇదే సిద్ధాంతాన్ని ఈ మహిళా అధికారులు పాటించారు. తమ పని చేస్తున్న ప్రభుత్వ శాఖలలో అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడ్డారు.. వివిధ పనుల నిమిత్తం తమ వద్దకు వచ్చే ప్రజలనుంచి డబ్బులు వసూలు చేయడం మొదలుపెట్టారు. డబ్బులు ఇవ్వని వారి పనులను పక్కన పెట్టారు. తద్వారా భారీగా వెనకేసుకున్నారు. రోజులు మొత్తం ఒకేలా ఉండవు కాబట్టి.. వీరి లంచం వ్యవహారం బయటపడింది. చివరికి తెలంగాణ ఏసీబీ అధికారులు విస్తృతంగా నిర్వహించిన దాడుల్లో వీరి బాగోతం అందరికీ తెలిసిపోయింది.. ఇప్పుడు వారి జీవితం జైలు పాలైంది.సాధారణంగా నేటి కాలంలో ఆడవాళు సాధిస్తున్న విజయాలు మగవాళ్లకు కూడా అసూయ కలిగిస్తున్నాయి. అనేక అడ్డంకులను దాటుకొని.. అనేక కట్టుబాట్లను పక్కనపెట్టి ఆడవాళ్లు గెలుపులను సొంతం చేసుకుంటున్నారు. వివిధ రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారు.. ఆకాశంలో సగం.. అవకాశాలలో సగం అని నిరూపిస్తున్నారు. అయితే కొంతమంది మహిళ అధికారులు మాత్రం అవినీతిలో పురుష అధికారులతో పోటీపడుతున్నారు. గతంలో అవినీతి నిరోధక శాఖ దాడులు చేసినప్పుడు పురుష అధికారులు మాత్రమే పట్టుబడేవారు. వారు మాత్రమే జైలుకు వెళ్లేవారు. కానీ నేటి కాలంలో పురుషులను మహిళా అధికారులు డామినేట్ చేస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ వెల్లడించిన గణాంకాలు ఇందుకు నిదర్శనం గా నిలుస్తున్నాయి.. సంబంధిత శాఖలో మహిళా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించి.. భారీగా లంచాలు వసూలు చేస్తున్నారు. అయితే కొంతమంది అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించడంతో ఈ మహిళ అధికారుల బండారం బయటపడింది.తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ చేసిన దాడుల్లో ఈ ఏడాది ఇప్పటివరకు 18 మంది మహిళ అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు.. వేల నుంచి మొదలు పెడితే లక్షల వరకు లంచాలు తీసుకుంటూ దొరికిపోయారు.. పైగా లంచాలు తీసుకునే విషయంలో వీరు డిమాండ్ చేస్తూ ఉండడం గమనార్హం.. ఇక పురుష అధికారులలో వంద మందికి పైగా ఆఫీసర్లు ఏసీబీ అధికారుల దాడుల్లో పట్టుబడ్డారు.. అయితే మహిళా అధికారులు ఎక్కువగా రెవెన్యూ, ఇరిగేషన్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థల పరిధిలో పని చేసేవారే ఏసీబీ దాడుల్లో పట్టుబడడం విశేషం.."మహిళా అధికారులు ఇటీవల మేము చేస్తున్న దాడుల్లో దొరికిపోతున్నారు.. లంచాలు వసూలు చేసే విషయంలో మహిళా అధికారులు ఏమాత్రం తగ్గడం లేదు. గతంలో మహిళ అధికారుల్లో కొంత భయం ఉండేది.కానీ ఇప్పుడు అది పూర్తిగా మారిపోయింది. పైగా డబ్బులు వసూలు చేసే విషయంలో వారు డిమాండ్ పూర్వక వైఖరి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా అధికారులపై ఫిర్యాదులు పెరిగిపోయాయి..పక్కా ఆధారాలతో రంగంలోకి దిగిన తర్వాత.. ఇటువంటి లంచగొండి అధికారులను పట్టుకుంటున్నాం.. ఆధారాలతో సహా వారిని చట్టం ముందు దోషులుగా నిలబెడుతున్నామని" అవినీతి నిరోధక శాఖ అధికారులు అంటున్నారు.

## వరంగల్ లో ఇంటర్నేషనల్ స్టేడియం

వరంగల్, జూలై 21,వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు క్రీడా పాఠశాల, స్టేడియం ఏర్పాటుకు విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం వరంగల్ క్రీడా రంగానికి కొత్త ఊపిరిని పోస్తుందని ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువత, క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారని మరోసారి రుజువైంది. వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల బృందం, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి.. వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిపై సీఎం సానుకూలంగా స్పందించి.. వెంటనే అధికారులను విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ వద్ద ఉన్న సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. రాష్ట్రంలో యువతకు నాణ్యమైన విద్య, క్రీడా ప్రోత్సాహం అందించడంలో సీఎం తీసుకుంటున్న చర్యలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా నుంచి ఇప్పటికే అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించారని.. కొందరు అర్జున, ద్రోణాచార్య అవార్డులు కూడా పొందారని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వివరించారు.ప్రస్తుతం వరంగల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం మాత్రమే ఉందని.. అయితే అది పెరుగుతున్న జనాభా, క్రీడాకారుల అవసరాలను తీర్చలేకపోతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో.. హనుమకొండ జిల్లాలో తెలంగాణ క్రీడా పాఠశాల ఏర్పాటుతో పాటు.. ప్రత్యేకంగా ఒక క్రికెట్ స్టేడియం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. దీనికోసం అవసరమైన 30 ఎకరాల భూమి ధర్మసాగర్ మండలం ఉన్నికిచెర్ల గ్రామంలో.. జాతీయ రహదారి 163కి ఆనుకుని అందుబాటులో ఉందని వారు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.వరంగల్ నగరం హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరంగా.. ఉత్తర తెలంగాణలో విద్యా, వైద్య, ఇంజనీరింగ్, నిట్, కాకతీయ యూనివర్సిటీ వంటి విద్యా కేంద్రాలతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. యువతలో క్రికెట్‌పై ఉన్న అపారమైన ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, వరంగల్‌లో ఒక ప్రత్యేక క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉందని వివరించారు. సీఎం ఇప్పటికే చేపడుతున్న నగర అభివృద్ధి చర్యలలో భాగంగా క్రికెట్ స్టేడియం మంజూరైతే, అది వరంగల్ నగరానికి ఒక మణిహారంగా మారుతుందని తెలిపారు.ఎమ్మెల్యేల విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన సీఎం రేవంత్ రెడ్డి, తక్షణమే సంబంధిత శాఖ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడారు.

వరంగల్‌లో క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, తగిన విధివిధానాలను రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని.. త్వరలోనే క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని సీఎం హామీ ఇచ్చారు.

ఈ హామీతో వరంగల్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లు వరంగల్ క్రీడా రంగానికి కొత్త ఉత్సాహాన్ని అందించి, భవిష్యత్తులో అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దే అవకాశం ఉంది.

## ప్రశాంతంగా తుడుందెబ్బ బంద్

ఆదిలాబాద్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్ కి తుడుందెబ్బ పిలుపునిచ్చి నేపథ్యంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమైయాయి. ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ముందు ఆదివాసీలు ధర్నాకు దిగారు. టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ జి.ఓ.49 ని రద్దు చేయాలని ఆదివాసీ సంఘాల డిమాండ్.

# మూడు పార్టీలు.. అంతర్గత పోరు

హైదరాబాద్, జూలై 21, తెలంగాణలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో అసమ్మతి రాగాలు సెగలు రేపుతున్నాయి. ఈ మూడు పార్టీల్లో గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు అంతర్గతంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ కార్యక్రమాలతో కాక పుట్టిస్తుండగా, బీజేపీలో ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ వాడివేడి వ్యాఖ్యలు కమలం పార్టీని కుదిపేస్తున్నాయి. ఇక అధికార కాంగ్రెస్ లో భువనగిరి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన కామెంట్స్ హస్తం పార్టీలో దుమారాన్నే లేపుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ అంతర్గత సమస్యలను పరిష్కరించకపోతే ఈ మూడు పార్టీలకు ఇబ్బందులు తప్పవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు కల్వకుంట్ల కవిత రాసిన లేఖ విడుదల కావడం, ఆ తర్వాత పార్టీలో "దయ్యాలున్నాయని" వ్యాఖ్యలు చేయడం నుంచి తెలంగాణ జాగృతి జెండా, ఎజెండా వరకు గులాబీ పార్టీలో తీవ్ర ప్రకంపనలు రేపుతున్నాయి. ఏకంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనే కవిత నేరుగా అసమ్మతి అస్త్రం సంధించడం విశేషం. ఇప్పటివరకు దీనిపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ గాని, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గాని ఎలాంటి చర్యలు తీసుకోని పరిస్థితి ఉంది. ఇలాగే కవిత తన సొంత ఎజెండాతో పని చేసుకుంటూ పోతే చర్యలు తప్పవన్న చర్చ పార్టీలో సాగుతోంది. ఏది ఏమైనా ప్రతిపక్షంగా బలపడాల్సిన తరుణంలో ఎమ్మెల్సీ కవిత చేస్తోన్న వ్యాఖ్యలు, రాజకీయంగా వేస్తున్న అడుగులు ఆ పార్టీని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పార్టీ ముఖ్యులు అంతర్గతంగా మదనపడుతున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణే తాను చేపడుతున్నట్లు కవిత చెబుతున్నారు..తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో ఉండి, చివరిలో తప్పిపోయినప్పటి నుండి ఎంపీ ఈటల రాజేందర్ రాజకీయంగా కొంత మౌనంగా ఉన్నారు. అయితే ఇటీవలే కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన తర్వాత ఆయన చేసిన కామెంట్స్‌పై బీజేపీలో రచ్చ రచ్చే నడిచింది. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి "ఏటీఎంగా మారిందని" ప్రధాని మోదీ గతంలో వ్యాఖ్యలు చేశారు. అయితే కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన తర్వాత ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ, "కాళేశ్వరం ప్రాజెక్టు క్యాబినెట్ అనుమతితోనే నిర్మించారు, నేను ఆర్థిక మంత్రిగా నిధుల విషయంలో మాత్రమే జోక్యం చేసుకున్నాను" అని చెప్పారు."కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు మేలు చేసేదే, కానీ ఇందులో అవినీతి జరిగింది" అని కూడా చెప్పారు. అయితే ఇది ప్రధాని మోదీ వ్యాఖ్యలకు భిన్నంగా ఉందన్నది బీజేపీలోని కొందరి వాదన. దీనిపై వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ "తాము మాట మార్చేందుకు ఊసరవెల్లులం కాదని, ప్రధాని మోదీ అభిప్రాయమే పార్టీ అభిప్రాయమని" కుండబద్దలు కొట్టారు. ఇలా ఈ అంశం ఇరువురి మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. అధ్యక్ష పదవిని ఆశించినా హైకమాండ్ నుండి అతనికి గ్రీన్ సిగ్నల్ దక్కలేదు. ఆ పదవిని రాంచందర్ రావు ఎగురేసుకుపోయారు. అప్పటి నుండి ఈటలకు ప్రాధాన్యత ఉందన్న వాదన బీజేపీలో ఉంది. ఈ క్రమంలోనే ఈటల పార్టీలోని అసంతృప్తి నేతలతో మంతనాలు జరుపుతున్నారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈరోజు శామీర్‌పేటలోని తన నివాసంలో చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి:

"నీ చరిత్ర ఏంటో, నా చరిత్ర ఏంటో మొత్తం పైకి పంపిస్తా... నా చరిత్ర తెలియదు నా.....కొ...కా""2019లో మోదీ ప్రభంజనం ఉన్నా నేను గెలిచా. టీఆర్ఎస్‌కు 53 వేల మెజార్టీ వచ్చింది. నీకు మెజార్టీయే రాలేదు.""నేను ఎవరికీ భయపడేది లేదు. నాపై జరిగే కుట్రలను ఎదుర్కొంటా.""కడుపులో కత్తులు పెట్టుకునే వారు పార్టీలో ఉంటారు. వారితో యుద్ధం చేయడం కష్టం కానీ ఎదురెళ్లి నిలబడాల్సిందే.""నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల మధ్యే ఉంటా, నా బలం ప్రజాదరణ. పార్టీ కాదు, ప్రజలే."ఈ వ్యాఖ్యలన్నీ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి మాట్లాడినవే అన్న చర్చ సర్వత్రా సాగుతోంది. ఇటీవలే ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేయడం ఆ పార్టీలోని విభేదాలను ఆవిష్కరిస్తే, ఎంపీ ఈటల రాజేందర్ ఈరోజుటి వ్యాఖ్యలు పార్టీలోని అంతర్గత విభేదాలు తారాస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది.బీఆర్ఎస్, బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఇలా ఉంటే, అధికార పార్టీ కాంగ్రెస్ కూడా ఇందుకు మినహాయింపు కాదని ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తేల్చి చెబుతున్నాయి. "పదేళ్లు నేనే సీఎం ఉంటా" అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు.

సీఎం పదవిని పార్టీలో "ఎవరూ శాశ్వతంగా రాయించుకోలేరని", పార్టీలో "అందరి సమిష్టి నిర్ణయమని" సీఎం రేవంత్ రెడ్డిపై కౌంటర్ అటాక్ చేశారు. ఇది "పార్టీ విధానాలకు వ్యతిరేకం" అన్నారు. పార్టీని "సామ్రాజ్యంలా భావిస్తే, పార్టీ నేతలు, కార్యకర్తలు సహించరని" చెప్పారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు "ప్రజాస్వామ్య పద్ధతిలో సీఎం ఎన్నిక ఉంటుందని" చెప్పారు. అంతే కాకుండా సీఎం పదవికి "తాను రేసులో ఉన్నానని", మంత్రి పదవి కూడా దక్కకపోవడం పట్ల "తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు" రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు నేరుగా సీఎంను ఉద్దేశించినవే కావడంతో అధికార పార్టీలోనూ అసమ్మతి నివురుగప్పిన నిప్పులా ఉందని అర్థమవుతోంది., బీజేపీలో ఉన్నట్లే కాంగ్రెస్, బీఆర్ఎస్ లోనూ అసమ్మతి వర్గం తయారవుతోందని తెలుస్తోంది. అయితే రానున్న రోజుల్లో ఈ మూడు పార్టీలు అసమ్మతి రాగాలను ఆపేలా ఎలాంటి చర్యలు తీసుకుంటాయన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది. ఈ అసమ్మతి నేతలు సైతం పార్టీలో "ఉంటారా, వేరు కుంపటి పెడతారా" అన్న చర్చ నడుస్తోంది.

# తుంగతుర్తి కాంగ్రెస్ లో కీచులాటలు

నల్గొండ, జూలై 21, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి కాంగ్రెస్‌లో వర్గపోరుకు పెట్టింది పేరు. ఇది కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సొంత నియోజకవర్గం. 2009 వరకు ఈ సెగ్మెంట్ జనరల్ క్యాటగిరి కింద ఉండటంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇక్కడ నుంచి నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు. 2009 తర్వాత ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా మారడంతో..ఆయన సూర్యాపేటకు షిఫ్ట్ అయ్యారు. అయినా తన సొంత సెగ్మెంట్ తుంగుతుర్తి పాలిటిక్స్ తన కనుసన్నుల్లోనే జరిగేలా చూసుకుంటారు దామోదర్ రెడ్డిఇప్పటికీ తుంగతుర్తిలో దామోదర్ రెడ్డికి బలమైన అనుచరవర్గం ఉంది. అందుకే అక్కడ ఎవరు పోటీ చేయాలన్నా.. దామోదర్ రెడ్డి మద్దతు ఉండాల్సిందే. అయితే గతంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఉన్న అద్దంకి దయాకర్, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మందుల సామేల్..దామోదర్ రెడ్డి వర్గాన్ని పక్కనపెట్టి పనిచేయాలని ప్రయత్నిస్తుండటంతో గ్రూప్ వార్ రచ్చకెక్కుతోంది. దీంతో నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగినా.. ఆధిపత్యపోరు..పరస్పరం దాడులతో ఇష్యూ అవుతోంది.

రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవం కోసం సీఎం రేవంత్ రెడ్డి తాజాగా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరిలో పర్యటించారు. ఈ సందర్భంగా భారీ ఏర్పాట్లు చేశాయి పార్టీ శ్రేణులు. అయితే సీఎంకు స్వాగతం పలుకుతూ మాజీ మంత్రి దామోదర్ రెడ్డి వర్గం పెట్టిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపేశారు.ఎమ్మెల్యే తనయుడే ఫ్లెక్సీలను చింపేశారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇక గతంలోనూ పలు కాంట్రవర్సీల్లో మందుల సామేల్ పేరు ప్రచారం జరిగింది. కమిషన్ ఇవ్వాలంటూ లిక్కర్ వ్యాపారులతో ఆయన మాట్లాడినట్లు బయటికొచ్చిన వీడియోతో విమర్శలు ఎదుర్కొన్నారు ఎమ్మెల్యే. ఇక సొంత పార్టీ నేతలతో వైరం ఉండే ఉంది. ఈ అంశాలన్నీ సీఎం దృష్టికి వెళ్లడంతోనే..తిరుమలగిరి సభా వేదికగానే..పద్ధతి మార్చుకోవాలని డైరెక్ట్‌గా స్థానిక ఎమ్మెల్యేకు చురకలు అంటించారు రేవంత్.అసంతృప్తిగా ఉన్నవాళ్లను కూడా కలుపుకొని పోవాలని వేదిక మీదే చెప్పారు సీఎం రేవంత్. అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు అంతా ఒక్కటై గెలిపించారు..ఇప్పుడు వాళ్లను నువ్వు గెలిపించాలంటూ..తుంగతుర్తి ఎమ్మెల్యేపై చేయి వేసి మరీ మాట్లాడారు ముఖ్యమంత్రి. రేవంత్ మాటలను బట్టి చూస్తే..వ్యవహార శైలి మార్చుకోవాలని ఎమ్మెల్యేకి చెప్పినట్టేనన్న చర్చ జరుగుతోంది. అయితే ఎమ్మెల్యే సామెల్ అందర్నీ కలుపుకొని పోవడం లేదని..పాతవారిని పక్కనపెట్టి కొత్తవారిని ప్రోత్సహిస్తున్నారని లోకల్ లీడర్లు ఆరోపిస్తున్నారు.పాత కాంగ్రెస్ నేతలకు, కొత్త క్యాడర్‌కు గ్యాప్ ఉందన్న ప్రచారం జరుగుతోంది. వీటన్నింటిని ఇంటెలిజెన్స్ వర్గాలు ఎప్పటికప్పుడు సీఎంకు నివేదిస్తూనే ఉన్నాయట. దీంతో ఆయన కూడా నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై దృష్టి పెట్టారని.. అందులో భాగంగానే సభాముఖంగా అందరికీ విషయం అర్థం అయ్యేట్టు చెప్పారన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా ఆధిపత్య పోరు సమసిపోతుందా లేక ఎవరికీ వారే అన్నట్లు నడుచుకుంటారా అనేది వేచి చూడాలి.

## ఉచిత పథకాలపై నియంత్రణ రావాలి
## మండలి ఛైర్మన్ గుత్తా

నల్లగొండ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేసారు. ప్రస్తుత రాజకీయాల్లో నాయకులు మాట్లాడే భాషపై.. ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇప్పటికే ప్రజల్లో ఈసడింపు ఉంది.. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా మసలుకోండి. వ్యక్తులు కాదు.. వ్యవస్థలు ముఖ్యమన్నారు. దేశంలో పలు రాష్ట్రాల్లో అవినీతి పెరుగుతుంది. కేంద్రం, సుప్రినీకోర్టు, ఈసీ . ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత పథకాలపై నియంత్రణ తీసుకురావాలి. ఉచితాలతో ప్రభుత్వాలపై అదనపు భారం పడుతుందని అన్నారుఉ.ఉచితాలతో.. తెలంగాణ ప్రజలు కష్టపడి పనిచేసే తత్వం కోల్పోతున్నారు. బీహార్, ఛత్తీస్ ఘడ్ నుంచి కూలీ పనులకు వస్తున్నారు. ప్రజలు ప్రభుత్వం వైపు చేయి చాపాల్సిన అవసరం ఉండొద్దు.. ఇది మంచి పద్ధతి కాదు. ప్రజలకు పని, ఉపాధి కల్పించడం మీద దృష్టి పెట్టాలి. ఇరిగేషన్ శాఖలో అధికారులు అవినీతి అంతా, ఇంతా కాదు. ఎస్టిమేట్ పెంచి భారీ దోపిడికి పాల్పడుతున్నారు. జయలలిత, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పోయేటప్పుడు ఏమి తీసుకోలేదు. బనకచర్ల కు తెలంగాణ వ్యతిరేకం. కవిత – తీన్మార్ మల్లన్న విషయంలో.. అందరూ సంయమనం పాటించాలి. ప్రజా ప్రతినిధులు విలువలను పాటించాలి.. ప్రజలు ఈసడిసీచుకుంటున్నారని అన్నారు.

### ఆ పులస ఖరీదు 22 వేలు

యానాం మాంసాహార ప్రియులు అత్యంత ఇష్టంగా తినే పులసల సీజన్ యానాం లో మొదలైంది.. యానాం గౌతమి గోదావరికి ఎర్ర నీరు పోటెత్తిన సమయంలో మత్స్యకారులకు పులసలు చిక్కుతున్నాయి. యానాంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు సుమారు రెండు కేజీల బరువు ఉన్న పులస వలకి చిక్కింది. దీనిని వేలం పాటలో మార్కెట్ లో చేపల విక్రయించే పోనమండ భద్రం రత్నం దంపతులు 22,000 కి వేలంపాటలో అత్యధిక ధరకు దక్కించుకున్నారు.

## తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య

### -నేడు ఆయన జయంతి




దాశరథిగా ఆయన సుప్రసిద్ధుడు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి ప్రాతఃస్మరణీయుడు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికీ ప్రేరణనందించిన కవి దాశరథి. దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22న వరంగల్ జిల్లా గూడూరు గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం ఈ గ్రామం ఖమ్మం జిల్లాలో ఉంది. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బిఎ చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు. రైతుదే తెలంగాణము రైతుదే.ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని గర్జించాడు. దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపోవోయ్, తెగిపోవోయ్ అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసాడు. నిరంకుశ నిజాము పాలన గురించి.. ఓ నిజాము పిశాచమా, కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని తీగలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రతనాల వీణ ఎముకల్ మసిచేసి పొలాలు దున్ని భోషాణములన్ నవాబునకు స్వర్ణము నింపిన రైతుదే తెలంగాణము రైతుదే. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదులోని ఇందూరు కోటలో ఆయన్ని మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది నిజాము ప్రభుత్వం. ఆయనతోపాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నాడు. పళ్ళు తోముకోవడానికిచ్చే బొగ్గుతో జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు. మంచి ఉపన్యాసకుడు. భావప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకడు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా 1977 ఆగష్టు 15 నుండి 1983 వరకు పనిచేసాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. 1987 నవంబరు 5 న దాశరథి మరణించాడు. చిత్ర పరిశ్రమకు దాశరథి ఆగమనం'ఇద్దరు మిత్రులు' చిత్రం ద్వారా సుప్రసిద్ధ గేయ రచయిత చిత్రపరిశ్రమకు పరిచయం అయ్యారు. ఆయనే దాశరథి. ఈ పరిచయానికి పూర్వం దాశరథి తాను తెలుగులోకి అనువదించిన గాలిబ్ గేయాలను అక్కినేని నాగేశ్వరరావుకు అంకితం చేశారు. ఆ సభకు బూర్గుల రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. ఆ గేయ సంపుటిని మధుసూదనరావు చదివారు. ఆ శైలి ఆయనకు బాగా నచ్చింది. మీరు సినిమాలకు పాటలు వ్రాయకూడదా? అన్నారు మధుసూదనరావు. అందుకు సమాధానంగా "నాకు సంగీత పరిజ్ఞానం లేదు కదా ఎలా?" అన్నారు దాశరథి. "అదంతా మేం చూసుకుంటాం. మీరు వ్రాస్తారా ?" అన్నారు మధుసూదనరావు. ఒ.కె. అన్నారు దాశరథి. ఆ మర్నాడు మద్రాసు ప్రయాణమయ్యారు. తొలిసారిగా సంగీత దర్శకుడు ఎస్.రాజేశ్వరరావుతో మ్యూజిక్ సిట్టింగ్‌లో పాల్గొన్నారు దాశరథి. ట్యూన్‌కు రాస్తారా ? లేక మీరు రాస్తే నేను ట్యూన్ కట్టుకోవాలా? అనడిగారు రాజేశ్వరరావు. ట్యూన్‌కు రాయటమంటే ఏమిటి? ఆశ్చర్యంగా అడిగారు దాశరథి. అంటే 'నేను 'సరిగమలు' వ్రాసి ఇస్తే దాని ప్రకారం మీరు పదాలు వేయటం ఒక పద్ధతి. మీరు వ్రాస్తే దానికి నేను ట్యూన్ కట్టుకోవటం రెండవ పద్ధతి. ఈ రెంటిలో ఏది మీకు ఈజీ చెప్పండి' – అన్నారు రాజేశ్వరరావు. సరే మీరే ట్యూన్ ఇవ్వండి. రాస్తాను. ఛాయిస్ రాజేశ్వరరావు గారికే ఇచ్చారు దాశరథి. ట్యూన్ ఇచ్చి అలా తమలపాకు బిగిద్దామని వెళ్లారు రాజేశ్వరరావు. పది నిముషాల్లో తిరిగి వచ్చేసరికి 'రెడీ' అన్నారు దాశరథి. అప్పుడేనా? అని ఆశ్యర్యపోతూనే హార్మోనియంలో రాగాలాపన చేసి సరిచూసుకున్నారు రాజేశ్వరరావు. ఆయన ఆశ్చర్యానికి అంతులేదు.

వెంటనే చరణాలకు ట్యూన్ ఇచ్చి ఇలా పక్కకు వెళ్లి మధుసూదనరావు చెవులో గుసగుసగా చెప్పారు.."అమ్మో ! ఈయన అఖండుడండీ. నేను ఇచ్చింది చాలా కష్టమైన ట్యూన్. పది నిముషాల్లో రాసి పడేసారంటే నమ్మండి" అంటూ తెగ మెచ్చుకున్నారు రాజేశ్వరరావు. ఈ విధంగా దాశరథి కలం నుండి జాలువారిన తొలి సినిమా పాట 'ఖుషీఖుషీగా నవ్వుతూ చెలాకి మాటలు రువ్వుతూ', 'పాడవేల రాధికా' అంటూ సాగింది. "ఖుషీ ఖుషీగా నవ్వుతూ" పాట ట్యూన్ ఒక ఇంగ్లీషు ఆల్బమ్ నుండి తీసుకున్నారు రాజేశ్వరరావు గారు. హైదరాబాద్‌లో ఉంటూ ఇక్కడి 'ఖవ్వాలి' పాటల తీరుతెన్నులు తెలిసిన వారు కావటంతో చిత్రంలోని ఒక ఖవ్వాలి పాటను కూడా ఆయనతో వ్రాయించారు. "నవ్వాలి నవ్వాలి నీ నవ్వులు నాకే ఇవ్వాలి" అన్న ఈ పాట "ఇద్దరు మిత్రులు" చిత్రంలోని తొలి పాట. అలా ఆయన వెండితెరపై గీతాలను శ్రోతలకు రుచి చూపించారు.

# త్రివర్ణ పతాకానికి 78 ఏళ్ళు...

### -పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెండాగా రాజ్యాంగ సభ ఆమోదించింది ఈ రోజే




పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెండాగా రాజ్యాంగ సభ ఆమోదించింది ఈ రోజే.. త్రివర్ణ పతాకాన్ని అధికారిక పతాకంగా స్వీకరించి 78 ఏళ్ళు అయ్యింది. భారత జాతీయ పతాకం అన్నది దీర్ఘ చతురస్రాకారంలో కాషాయం, తెలుపు, పచ్చ రంగులు సమ నిష్పత్తిలో త్రివర్ణంగా ఉంటూ మధ్యలో 24 ఆకులు కలిగిన నేవీ బ్లూ రంగులో ఉండే చక్రమైన అశోక చక్రంతో ఉంటుంది. 1947 జూలై 22న భారత రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతం ఉన్న రూపంలో ఆమోదం పొందింది, 1947 ఆగస్టు 15న భారత డొమినియన్‌కు అధికారిక పతాకంగా ఆమోదం పొందింది. తర్వాత క్రమేపీ భారత గణతంత్రానికి అధికారిక పతాకంగా స్వీకరించారు. భారతదేశంలో తిరంగా లేక ట్రైకలర్ అన్న పదాలు భారత జాతీయ పతాకాన్ని సూచిస్తాయి. ఈ త్రివర్ణ పతాకాన్ని మన తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించారు.చట్టప్రకారం జెండా ఖద్దరుతో తయారుచేయాలి. జాతీయోద్యమానికి, స్వరాజ్య పోరాటానికి సంకేతంగా మహాత్మా గాంధీ ఖద్దరును ఉపయోగించడం దీనికి కారణం. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ పతాకాన్ని తయారుచేయాల్సిన పద్ధతిని, ప్రత్యేక లక్షణాలను నిర్దేశించింది. పతాకాన్ని తయారుచేయడానికి ఖాదీ అభివృద్ధి, గ్రామీణ పరిశ్రమల కమిషన్‌కే హక్కు ఉంది. ఈ కమిషన్ ఇతర స్థానిక గ్రూపులకు తయారీ అప్పగించిస్తుంది. 2009 నాటికి పతాకం ఏకైక తయారీదారుగా కర్ణాటక ఖాదీ గ్రామోద్యోగ సంయుక్త సంఘం ఉంది.భారత జెండా కోడ్, జాతీయ చిహ్నాలకు సంబంధించిన ఇతర చట్టాలు జెండా వాడుకకు వర్తిస్తాయి. మొదట్లో ఈ కోడ్ భారత స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ దినోత్సవాల సందర్భంగా తప్ప మిగతా రోజుల్లో సాధారణ పౌరులు జెండాను వాడడం నిషేధించింది. 2002లో నవీన్ జిందాల్ అభ్యర్ధన పరిశీలిస్తూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సాధారణ పౌరులు జెండాను వాడుకునేందుకు వీలుగా కోడ్‌ను సవరించమని భారత ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. దాన్ని అనుసరించి భారతీయ కేంద్ర మంత్రివర్గం కోడ్‌ను పరిమితంగా వాడేందుకు సాధారణ పౌరులకు వీలునిస్తూ సవరించింది. 2005లో మరోసారి కోడ్‌ను సవరించి కొన్ని రకాల దుస్తుల మీద ఉపయోగించడం సహా మరికొన్ని అదనపు వాడుకలను అనుమతించారు. జెండాను ఎగురవేయడం, ఇతర జాతీయ, సాధారణ జెండాలతో కలిపి భారత జాతీయ పతాకాన్ని వాడేప్పుడు అనుసరించాల్సిన విధానాలకు ఆ కోడ్ వర్తిస్తుంది.

# ఎమ్మెల్యే శ్రీగణేష్ పై దాడికి యత్నం



హైదరాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పై గుర్తుతెలియని వ్యక్తులుదాడికి ప్రయత్నించారు. తార్నాక లోని ఆర్టీసీ హాస్పటల్ సమీపంలో ఎమ్మెల్యే వాహనంపై కొంతమంది దుండగులు దూసుకువచ్చారు. అడ్డుకోబోయిన గన్ మెన్ ల చేతిలో నుంచి వెపన్స్ లాక్కోవడానికి ప్రయత్నించారు. దుండగుల బారి నుంచి తప్పించుకుని ఓయూ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ , పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారు.

# రెండు రూపాయలకే షర్ట్




మెదక్ నర్సాపూర్ లో ఓ బట్టల షాపులో 2 రూపాయలకే షర్ట్ అంటూ ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ కావడంతో కలకలం రేగింది. సోమవారం జు ఉదయం 11 గంటల నుంచి 11 గంటల 10 నిమిషాల వరకు రెండు రూపాయలకే షర్ట్ ఇస్తానని ఓనర్ ప్రచారం చేసుకున్నాడు. ఇన్ స్టా పోస్ట్ వైరల్ అవ్వడంతో షాపు వద్దకు యువకులు భారీగా వచ్చారు. షాపు వద్ద యువకుల మధ్య తోపులాట జరిగింది. భారీగా యువకులు రావడంతో ఓనర్ షాపు క్లోజ్ చేసి పరార్ అయ్యాడు. పోలీసులు వచ్చి యువకులను చెదరగొట్టారు.

# గత ప్రభుత్వంలో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయి.

## మంత్రి బిసి జనార్ధనరెడ్డి

తిరుపతి జగన్ తీరు చూస్తుంటే, దొంగే దొంగా అన్నట్లు ఉంది. కక్షపూరిత రాజకీయాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన రెడ్డి అన్నారు. ప్రజావేదిక కూల్చివేత, చంద్రబాబుని జైలుకు పంపడం కక్ష కాదా.. రాష్ట్రంలో ఇసుక, మద్యం కుంభకోణం జరిగింది. అసలైన నిందితులు ఎవరనేది,సిట్ దర్యాప్తు సంస్థ విచారణ చేస్తోంది. కంపెనీలు సృష్టించి, నగదును అక్రమంగా తరలించారు. ప్రభుత్వం నడుపుతున్న మద్యం దుకాణాల్లో నగదు లావాదేవీలు ఏంటని ప్రశ్నించారు.

నిందితులకు శిక్ష తప్పదు.. ఈ డబ్బు ఎక్కడికెళ్లింది, త్వరలో బయటకు వస్తుంది. కక్ష సాధింపులు లేవు కాబట్టే, మాకు ప్రజలు అధికారం ఇచ్చారు. బటన్లు నొక్కితే, ప్రజలు మీకు ఎందుకు 11 సీట్లు ఇచ్చారు. గత ప్రభుత్వంలో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం, ఇప్పటికే రోడ్లు మరమ్మతులు, నిర్మాణంకి 1200 కోట్ల ఖర్చు చేసాము. జగన్ ప్రభుత్వం, ఆర్ అండ్ బి శాఖను తలదించుకునేలా చేశారు. బిల్లులు ఇవ్వపోవడంతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. లిక్కర్ స్కామ్ లో చట్టం తన పని తాను చేస్తుందని అన్నారు.

# మృతుని కుటుంబానికి సంతాపం తెలిసినడీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు నియోజకవర్గ అట్లూరు మండలము వేములూరు గ్రామ వాస్తవ్యులు దేవర సీమయ్య నిన్నటి దినమున స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమములో మండల టిడిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ప్రమాణస్వీకారం



కౌతాళం మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా వెంకటపతి రాజు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అనంతరం చైర్మన్ గా ఎన్నికైన వెంకటపతి రాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రైతులకు వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బాపురం శివ మోహన్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి కోట్రేష్ గౌడ్, రమేష్ గౌడ్,కురుగోడు, దోడ్డన్న గౌడ్,అబ్దుల్ రెహ్మాన్,సోమశేఖర చౌదరి,శివప్ప గౌడ్,సిద్దు,రాజా బాబు, మంజునాథ ధని, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగల అరెస్టు



గుడివాడ రాష్ట్రంలోని ఐదు జిల్లాల పరిధిలో చోరీలకు పాల్పడుతున్న బైక్ దొంగలను కృష్ణాజిల్లా గుడివాడ పోలీసులు అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న బైక్ లు, పోలీసులు మీడియా ముందు ప్రదర్శించగ, గుడివాడ డిఎస్పి ధీరజ్ వినిల్ వివరాలు వెల్లడించారు.ఐదు జిల్లాల్లోనీ 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు తెలిపారు.దొంగల్లో ఒకరు ఆటో డ్రైవర్ కాగా, మరొకరు టాపిక్ పని చేస్తున్నారన్నారు.వారి వద్ద ఆరు లక్షల, 50వేల విలువచేసే 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి ధీరజ్ వినీల్ చెప్పారు. పార్కింగ్ ప్రాంతాలు మరియు, రద్దీ ప్రదేశాల్లో రెక్కి నిర్వహించి వీళ్ళు దొంగతనాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. నిందితులను కోర్టులో హాజర పరుస్తామని ఆయన అన్నారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన వన్టౌన్ సి.ఐ కే.శ్రీనివాస్, ఎస్సై గౌతమ్ కుమార్, కానిస్టేబుళ్లు సురేంద్రబాబు, వేణుగోపాల్, మురళీకృష్ణ, సత్యనారాయణలను అభినందించిన డిఎస్పి ధీరజ్ వినీల్ వారికి రివార్డులు అందించారు.

## ఉద్యమకారుల హక్కులు, ఆత్మగౌరవం,కొరకు చలో గన్ పార్క్...

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి పిలుపు.

జమ్మికుంట, ప్రజాక్రాంతి జూలై 21... సోమవారం జమ్మికుంట లో ఎర్పాటు చెసినా విలేకరుల సమావేశములో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మట్లాడుతుతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గం మరియు జమ్మికుంట, ఇల్లంతకుంట మండల కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, నియామాకపు ఉత్తర్వులు అందజేశారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నకీర్త.రాజు, ను జమ్మికుంట మండల ఉపాధ్యక్షునిగా పేరవేని. రమేష్, ఇల్లంతకుంట మండల సహాయ కార్యదర్శిగా గుడికందుల.రాజయ్య,ను నియమిస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎక్కటి సంజీవరెడ్డి, మరియు నాయకులు మాట్లాడుతూ: మంగళవారం రోజు చలో ఘన్‌పార్క్ హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికీ తెలంగాణ ఉద్యమకారులు తమ విధిగా భావించి హాజరు అయి వారి హక్కుల కోరకు ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం హజరు కాగలరని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి.సంజీవరెడ్డి పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆరే.రమేష్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కార్యదర్శి పాకాల.మల్లారెడ్డి, గురుకుంట్ల.రాజీరు, ముత్యాల.రమేష్, పెరవేన.కుమార్ యాదవ్, మిల్కూరి.మల్లారెడ్డి, తధితరులు పాల్గొన్నారు...

## జువెలరీ షాప్ లో భారీ దొంగతనం

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో ఉన్న సాయి సంతోషి జువెలరీ షాప్ లో భారీ దొంగతనం జరిగింది. అర్ధరాత్రి సమయంలో గ్యాస్ కట్టర్ సహాయంతో మెయిన్ షెటర్ కట్ చేసి. మరోవైపు వెనుక నుంచి బాత్రూంకు రంధ్రం చేసి ఏకంగా 18 కేజీల బంగారు నగలను దొంగలు దోచుకెళ్ళారు. ఉదయం షాప్ ఓపెన్ చేసే సమయంలో గ్యాస్ కట్టర్ తో షట్టర్ కట్ చేసి ఉండటం, బంగారం దుకాణం అంతా నగల స్థానంలో ఖాళీగా ఉండడం, బాత్రూంలో గోడకు రంధరం చేసి ఉండటంతో.. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సూర్యాపేట పట్టణ పోలీసులు, క్లూస్ టీమ్ లు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. అలాగే సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దాదాపు 18 కోట్ల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు ఇతర వస్తువులు భారీ చోరీకి గురి కావడంతో.. నగల దుకాణం వ్యాపారి కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది.

## ఖర్గెకు జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్ పి సి సి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 83 సంవత్సరాల నుండి 84 సంవత్సరాల కి అడుగుపెడుతున్న సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంబర్పేట్ లోని తన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. పార్లమెంటులో మోడీ చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా, ఆర్ఎస్ఎస్, బిజెపి లకు వ్యతిరేకంగా పనిచేస్తున్న తమ నాయకుడు ఖర్గే అని అన్నారు. తెలంగాణలో కులగనన జరుగుతున్నట్టే అన్ని రాష్ట్రాల్లో జరగాలని రాహుల్ గాంధీ కోరుకుంటున్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రాహుల్ గాంధీ ఆలోచిస్తున్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారనీ గుర్తు చేశారు.

## వైభవంగా స్వామివారి తులసీ దళార్చన

సింహాచలం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు తులసి దళాల తో అత్యంత వైభవంగా తులసీ దళార్చన తులసీ దళార్చన లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తులు సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా తులసీ దళార్చన అత్యంత వైభవంగా, నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి తులసీ దళార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## వైకాపా నిరసన

కొవ్వూరు ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరు శ్రీనివాస్,కొవ్వూరు ఇంచార్జ్ తలారి వెంకట్రావు, పార్టీ శ్రేణులతో కలిసి తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు..ఈసందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బదులు రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని రాష్ట్రంలో చంద్రబాబు లోకేష్ చెప్పిన విధంగా రాజ్యాంగ వ్యవస్థలన్నీ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రమే అమలు చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాయి రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ చంద్రబాబు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలియజేశారు..

## ఇంటికి చేరుకున్న ముద్రగడ

కిర్లంపూడి సీనియర్ నే ముద్రగడ పద్మనాభం సోమవారం అంబులెన్స్ లో కిర్లంపూడి తన నివాసానికి చేరుకున్నారు. పద్మనాభరెడ్డికి అయన భార్య దిష్టి తీసిన తరువాత కుటుంబ సభ్యులు ఇంట్లోకి తీసుకెళ్లారు. మాజీ ఎంపీ వంగా గీత జగ్గంపేట వైఎస్ఆర్పి ఇన్చార్జి మాజీమంత్రి తోట నరసింహం తదితరులు అయన ఇంటికి వచ్చారు.

## ఏసిపి మాధవిని పరమార్శించిన టిఎన్జీవో సంఘ నాయకులు

కరీంనగర్ )హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న మహేష్ బాబు ఇటీవల హఠాత్తుగా గుండెపోటుతో మరణించగా కరీంనగర్ లోని ఏసిపి నివాసంలో ఏసిపి మాధవినీ వారి కుటుంబ సభ్యులను పరమార్శించినారు డిఎస్పి మహేష్ చిత్రపటానికి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి వారి మరణాన్ని తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని టిఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, కరీంనగర్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కోరారు పరమార్శించిన వారిలో కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, టీఎన్జీవో నాయకులు ఒంటెల రవీందర్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, గంగారపు రమేష్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, రాజ మల్లయ్య, వెంకట్ రెడ్డి, కోటేష్ తదితరులు ఉన్నారు.

## ఏకాదశి పర్వదినాన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మండల దీక్ష చారిటబుల్ ట్రస్ట్ గిరిప్రదక్షిణ

యాదగిరిగుట్ట, జూలై 21 ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి మండల దీక్ష చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గిరి ప్రదక్షణ ఆసాంతం ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ స్వామివారి భజనలతో మారు మోగింది. ఉదయం 6 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద శ్రీ స్వామివారి పాదాల చెంత నుండి ప్రారంభమైన గిరి ప్రదక్షణ గంటపాటు కొనసాగింది. ఈ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గంగు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షుడు, ఈదులకంటి రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పబ్బాల శ్రీరాములు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ పంచనారసింహుని నామస్మరణతో భక్తుల జీవితాలు పంచామృతంలా మారుతాయని అన్నారు. ప్రతి శనివారం, ప్రతి నెల శ్రీ స్వామి వారి స్వాతి నక్షత్రం రోజున, ఏకాదశి పర్వదినం రోజున, అలాగే శ్రీ స్వామివారి ప్రత్యేక సందర్భాలలో కూడా గిరి ప్రదర్శన కొనసాగించడం జరుగుతుందన్నారు.

# మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు హరీష్ రావు



సిద్దిపేట ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేది. కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి అక్కడ చంద్రబాబు వచ్చాక సీన్ రివర్స్ అయింది. ఏపీలో ఎకరా అమ్మితే తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుంది. రేవంత్ కి పాలన చేతకాక తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చింది. మళ్ళీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీష్ రావు అన్నారు.

కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు. రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారని అనంనారు.

కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్ లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరుబావుల మోటర్ల మెకానిక్ లు మాత్రమే బాగుపడ్డారని అన్నారు.

ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేది. కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి అక్కడ చంద్రబాబు వచ్చాక సీన్ రివర్స్ అయింది. ఏపీలో ఎకరా అమ్మితే తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుంది. రేవంత్ కి పాలన చేతకాక తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చింది. మళ్ళీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

గజ్వేల్ లో కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు. గజ్వేల్ లో అన్ని మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టింది. నాయకులు ఎవరు గ్రూపుల జోలికిపోవొద్దు. రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి నిర్ణయం తీసుకుందామని అన్నారు.

# కళ్యాణ మహోత్సవానికి మంత్రి ఆనం ను ఆహ్వానించిన ఫిట్ పర్సన్

### మంత్రిచే స్వామివారి గోడపత్రిక ఆవిష్కరణ
### కళ్యాణోత్సవానికి హాజరవుతా మంత్రి ఆనం హామీ

బ్రహ్మంగారిమఠం భూత, భవిష్యత్తు, వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠంలో ఆగస్టు నెల ఎనిమిదో తారీఖున బ్రహ్మంగారిమఠం లో శ్రీ మాతా గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మాస కళ్యాణ మహోత్సవము జరుపుతున్నామని ఆ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారిని ఆహ్వానించడం జరిగినదని అందుకు మంత్రిగారు సుముఖత వ్యక్తం చేస్తూ తప్పకుండా ఈ మాస కళ్యాణ మహోత్సవానికి తాను హాజరవుతానని మంత్రి చెప్పినట్లు బ్రహ్మంగారిమఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ సోమవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రిని కలిసిన సందర్భంలోనే ఆగస్టు నెలలో జరిగే మాస కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను కూడా మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలో మొట్టమొదటిసారిగా ఈ యొక్క మాస కళ్యాణ మహోత్సవం ప్రతినెల జరపడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఆయన కొనియాడారు సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత మాత గోవింద మాంబతో కలిపి కళ్యాణం జరుగుతూ ఉండేదని ఇప్పుడు నెలకోసారి ఈ మాస కళ్యాణం జరగడం భక్తులు స్వామివారి కల్యాణాన్ని దగ్గరుండి చేపించే అవకాశం బ్రహ్మంగారిమఠం వారు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ మాస కళ్యాణ ఉత్సవాన్ని స్వామి వారి భక్తులు అందరూ, విరివిగా ఉపయోగించుకొని ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలు, భక్తులకు మంత్రి పిలుపునిచ్చారన్నారు. అలాగే స్వామివారి రథం మాడవీధులు రోడ్డు విస్తరణకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారములు ఉంటాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం అల్లుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మాస కళ్యాణ మహోత్సవాలను నెలనెలా ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి భక్తులు వారి వారి పేర్ల మీద చేపించేందుకు సులువుగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని రితీష్ కుమార్ అని పిలుపునిచ్చారు. అలాగే ఈ మాస కళ్యాణ మహోత్సవాలలో పాల్గొనేందుకు తమ కుమారుల పేరిట రెండు లక్షల రూపాయలు ఈ యొక్క మాస కళ్యాణంనకు శాశ్వత ఉభయదారులుగా ఉంటాము అని రితీష్ కుమార్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగినదని బ్రహ్మంగారిమఠం దేవాలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మఠం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో 'జీరో ఫేర్ టిక్కెట్'?

### మహిళలకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వివరాలతో టిక్కెట్ల జారీ?
### రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు ?
### సొంతంగా విద్యుత్ ఉత్పత్తి-చార్జింగ్ స్టేషన్లతోనే స్వయంసమృద్ధి ?
### ఆగస్ట్ 15 నుంచి పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



అమరావతి, జూలై 21: ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు చేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు 'జీరో ఫేరో టిక్కెట్' ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు... ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి... 100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ... వంటి వివరాలు ఆ టిక్కెట్‌లో పొందుపరచాలని చెప్పారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్దిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సోమవారం సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏ ఏ రాష్ట్రాలకు ఆర్ధికంగా ఎంత భారం పడింది... మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. ఎట్టిపరిస్థితుల్లో పథకాన్ని ఆగస్ట్ 15 నుంచి సమర్ధవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

ఆర్టీసీని లాభాల బాట పట్టించండి : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం త్వరలో అమలు చేస్తున్నందున ఆర్టీసీకి భారం కాకుండా... ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణా వ్యయం తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభాల బాట పట్టించాలని ముఖ్యమంత్రి సూచించారు. లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలున్నాయి.. ఎటువంటి విధానాలు తీసుకురావాలి... అనే దానిపై ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్నవాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని... అలాగే ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపైనా అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు.

# ముదిరాజులకు ఆర్థిక చేయూత అందించాలి
## - ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట తిరుపతి



పెద్దపల్లి మత్స్య శాఖ సొసైటీలకు రుణ సహాయాన్ని అందించాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల, యువజన సర్వీసుల మంత్రి వాకిటి శ్రీహరికి ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట తిరుపతి వినతి అందజేశారు. సోమవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, స్టేట్ వీషరీస్ మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి దబ్బేటతిరుపతి నేతృత్వంలో మచ్చ గాంధీ మల్టీ స్టేట్ ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పులబోయన భీమన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో కలిశారు. ముదిరాజులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందించాలని, మత్స్య శాఖ సొసైటీలకు రుణ సహాయాన్ని కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరినట్లు వివరించారు. సొసైటీ నెలకొల్పి రెండేళ్లు గడుస్తున్నా రుణ సహాయం లేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రికి దృష్టికి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ముదిరాజు కుటుంబాలు కేవలం పండ్లతోటలు, చేపల అమ్మకం మీద జీవనం చేస్తున్నారని వారికి ఆర్థిక చేయూతను అందించాలని, ప్రభుత్వ సహకారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని రాష్ట్ర మంత్రి కి విన్నవించారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర అధ్యక్షులు దామెర రాజయ్య, ప్రచార కార్యదర్శి బోయపోతుల కొమరయ్య, ఫిషరీస్ సభ్యులు ఊదరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలం కు ఆర్టీసీ బస్సు



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రజానికానికి ఒక శుభవార్త... ఈ నెల 28 జూలై రోజున కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, కాంచీపురం, తిరుపతి, శ్రీకాళహస్తి ప్రత్యేక బస్సు నడిపించబడుతుందని డిపో మేనేజర్ ఇందు తెలిపారు. ఈ టూర్ ప్యాకేజ్ టికెట్ ధర ఒక్కరికి 5300 రూపాయలు. ప్రయాణం చేయాలనుకునేవారు సీటు బుకింగ్ కోసం ఈ నెంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు: 9701967519, 8801778959 మరియు వచ్చే నెలలో కూడా వారానికి ఒకటి చొప్పున టూర్ ప్యాకేజీలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విజయవాడ, అన్నవరం , భద్రాచలం, పంచారామాలు, షిరిడి వంటి ప్రముఖ యాత్ర స్థలాలు ఉండనున్నాయి. 30 మంది ప్రయాణికులు ఉండినచో వారి కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తామని డిపో మేనేజర్ ఇంధు తెలిపారు. ఈ టూర్ ప్యాకేజీలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఇందు కోరారు.

# నూతన సొసైటీ చైర్మన్ గా వెంకటపతి రాజు ప్రమాణ స్వీకార మహోత్సవంలో తెలుగుదేశం నాయకులు సందడి



కౌతాళం మండల కేంద్రంలో వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా వెంకటపతి రాజు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకర మహోత్సవంలో తెలుగుదేశం నాయకులు కూటమి నాయకులు రాఘవేంద్ర రెడ్డి, సురేష్ నాయుడు సతీష్ నాయుడు, అడివప్ప గౌడ్,టిప్పు సుల్తాన్చౌదరి బసవ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బజన హాల్ సొసైటీ చైర్మన్ గా మారెప్ప సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. సభ్యులుగా కురువ వీరేష్,కామవరం నబి ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తానని సొసైటీ తరఫున రైతులకు అందించాల్సిన సబ్సిడీ ఎరువులు వ్యవసాయ రుణాలు సకాలంలో అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ,బూత్ కమిటీ ఇన్చార్జులు, గ్రామాల కూటమి నాయకులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



అదిలాబాద్ ప్రతి సమస్య పై సరైన పరిష్కారం చూపాలని ఆదేశం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 26 ఫిర్యాదుల స్వీకరణ.సోమవారం ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఫోన్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు.బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ పరిధిలో ఉండే ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ, దాదాపు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల సమస్యలను విని వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సమస్యల ను పరిష్కరించాలని ఆదేశాలను జారీ చేశారు. పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 26 ఫిర్యాదులు రాగా ఓపికగా సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లా ఎస్పీ వద్దకు వచ్చే ఫిర్యాదులలో భూ సమస్యలలో కుటుంబ సభ్యుల మోసం, నకిలీ రిజిస్ట్రేషన్లు, డబల్ రిజిస్ట్రేషన్ లతో మోసం చేసే వ్యక్తుల పై ఫిర్యాదు లు అందాయని వాటిపై సరైన ఆధారాలతో కేసులను నమోదు చేయాలని తెలిపారు. తదుపరి జిల్లాలో వివిధ కారణాలతో పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులపై మరియు భార్యాభర్తల సమస్యలపై మరియు కుటుంబ కలహాలు, తండ్రి కొడుకుల సమస్యల ఫిర్యాదులు, వడ్డీ వ్యాపారుల సమస్యలు, భూ సమస్యలు వాటి పరిష్కారానికి జిల్లా ఎస్పీకి ప్రజలు సంప్రదించడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజున నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సమస్యలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు సమర్పించవచ్చని తెలిపారు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీకి వాట్సఅప్ ద్వారా సమాచారం అందించాలంటే లేదా ఫిర్యాదు చేయాలంటే 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు

# జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ..... సీఎం రేవంత్ రెడ్డి

భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి

పిడుగుపాటు వల్ల మానవ, పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు


ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు నోటీస్ బోర్డు పై నమోదు చేయాలి

నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు

వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం






**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై-21: (ప్రజాబలం ప్రతినిధి)**జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు.

జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులు గా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో హైదరా ఆధ్వర్యంలో 150 బృందాలను సిద్ధం చేశామని అన్నారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు.వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహించాలని, ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పర్యవేక్షించాలని అన్నారు. అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మన ప్రాజెక్టులలో నీరు నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వారి ఉత్పత్తి చేశామని అన్నారు. గోదావరి బేసిన్ లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని, ఇక్కడ నీరు వృధాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.

ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని, 2 పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులు ముందస్తుగా ఎరువుల స్టాక్ పెట్టుకోకుండా అవగాహన కలిగించాలని అన్నారు.20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల కోసం కాకుండా ఇతర అంశాలకు, డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియోగిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని అన్నారు.వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7 లక్షల రేషన్ కార్డులను ,31 లక్షల లబ్ధిదారులతో మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని, ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని, ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒక చోట పాల్గొనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డిఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కిందిస్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దుల మండలాల వద్ద చెక్పోస్ట్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. ముస్తాబాద్- సిద్దిపేట మార్గంలో గంభీరావుపేట - కామారెడ్డి మార్గంలో.. రుద్రంగి -కోరుట్ల మార్గంలో బోయిన్పల్లి - కరీంనగర్ మార్గంలో చెక్పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్ల మరమ్మతుకు అవసరమైన మెటీరియల్లు సిద్ధంగా ఉంచుకోవాలని ఆర్ అండ్ బి, పి ఆర్ ఈఈ లను కలెక్టర్ ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాబాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సివిల్ సప్లై డిఎం రజిత, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్, సీ పీ ఓ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈఈ లు వెంకట రమణయ్య, సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, డీ సీ హెచ్ ఎస్ పెంచలయ్య ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మాయంగా రోడ్డు గుర్తించని అధికారులు

కాంట్రాక్టర్ నామ మాత్రంగా కంకర వేసి వదిలేశాడు

ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం

ఎప్పటిలాగే రోడ్డు మొత్తం గుంతల మయం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై, 21 (ప్రజబలం )**సంగారెడ్డి జిల్లా :అందోల్ నియోజకవర్గం పరిదిలోగల, జాతీయ రహదారి 161,నుండి సంగుపేట్,ఇటిక్యాల, ముదిమాణిక్యం,మీదుగా పొంచారం వరకు, మన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కృషితో నియోజకవర్గంలోని, కొన్ని మండల గ్రామాలలో, కంకర వేసే, బిటి రోడ్లు కూడా వేశారు, కానీ పుల్కల్ మండలంలోని, నేషనల్ 161,హైవే జాతీయ రహదారి నుండి, మండల కేంద్రమైన పుల్కల్ కు వెళ్లే ప్రధాన రహదారిని, మాత్రం అధికారులు గాలికి వదిలేశారు, మొన్నటికి మొన్న ముద్దయిపేట చౌరస్తా నుండి, పోచారం వరకు, బిటి రోడ్డు వేశారు, అంతేకాకుండా, వారం రోజుల క్రింద అందోల్ మండలం కన్సానపల్లి గ్రామం నుండి జాతీయ రహదారి 161 వరకు, రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు పనులు ప్రారంభించి బీటీ రోడ్డు వేసుకుంటున్నారు, ఈ సంగుపేట పోచారం రోడ్డు విషయమై అంతకు ముందు ఎన్నోసార్లు గుంతల మాయంగా మారి ద్విచక్ర వాహనదారులు, ఎందరో గాయాలపాలై దావకానలకు లక్షలు వేచ్చించుకున్నారు, ఈ విషయమై ఎన్నిసార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన, అధికారులు చోద్యం చూస్తూ ఉండిపోయారు తప్ప ఈ రోడ్డు విషయం పట్టించుకోలేదు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈ రోడ్ల గురించి నిధులు కేటాయించి, పనులు ప్రారంభించినప్పటికీ, సదురు కాంట్రాక్టర్, ఈ సంగపేట్, పోచారం ప్రధాన రహదారి పైన, బీటీ రోడ్డుకు ప్యాజులు వేసినట్టు, అరకొరగా కంకర తొక్కించి వదిలేశాడు, ఈ రోడ్డుపై కంకర వేసి 10 నెలలు గడుస్తున్న, ఇంతవరకు బీటీ రోడ్డు ప్రారంభించలేదు, ఇదిలా ఉంటే గడిచిన ఎండాకాలంలో, ఈ రోడ్డుపై వేసిన కంకర దస్టుతో ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగి రోడ్డు మీద ఉన్న డస్ట్ కళ్ళల్లో పడి చాలామంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, ఈ విషయం ఎన్నిసార్లు పత్రికలో వచ్చిన అధికారుల నిర్లక్ష్యం వల్ల, ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు, మళ్లీ రోడ్డు పరిస్థితి మొదటికే వచ్చింది, రోడ్డు మొత్తం గుంతల మయంగా మారి చిన్న వర్షానికే నీరు రోడ్డు పైన గుంతలలో నీలిచి ప్రయాణికులకు రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుంది, ఇది ఇలా ఉంచి, అందోల్- జోగిపేట, మునిసిపల్ రోడ్డు విస్తరణ పనులు మాత్రం, జోరుగా సాగుతున్నాయి, మండల కాగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, మీరందరు,సంఘటీతమై,ఈ సంగుపేట రోడ్డు విషయమై గౌరవ మంత్రిని కలిసి ఈ రోడ్డు బీటి వేయించండి, అని ప్రజలు కోరుకుంటున్నారు, లేదంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీకి ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉందని, ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి, వెంటనే సంగుపేట పోచారం బిటి రోడ్డు వేయాలని వాహనదారులు ప్రజలు అధికారులను కోరుతున్నారు...

## అత్యవసర సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



రాయచోటి, జూలై 21: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్×ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులులక్కిరెడ్డిపల్లి మండలం కాకులవరం గ్రామానికి చెందిన సుమలత తాను అంగన్వాడి సహాయకురాలిగా పనిచేస్తున్నానని తనకు తల్లికి వందనం నగదు రాలేదని నగదు వచ్చేలా చూడగలరని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. నందలూరు మండలం పాటూరు గ్రామపంచాయతీకి చెందిన నరసింహులు తాను పల్లె పండుగ కార్యక్రమంలో రహదారి నిర్మాణం చేశానని తనకు రావలసిన నగదు ఇంతవరకు రాలేదని నగదు తనకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. కేవీ పల్లి మండలానికి చెందిన భాష తనకు రెండు కాళ్లు లేవని, పేద వాడినని త్రిచక్ర వాహనాన్ని తనకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలల తనిఖీల నివేదికల పై చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా సాంఘిక, వెనుకబడిన తరగతుల, గిరిజన మరియు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులతో అన్నమయ్య జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో ఉన్న వసతులు తదితర అంశాల తనిఖీ పైసమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని 156 సంక్షేమ హాస్టళ్లను మరియు 2176 సంక్షేమ పాఠశాలలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. నీటి వసతి, మరుగుదొడ్లు, భోజనం తయారీ విధానం, తదితరాంశాలపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే తనిఖీ చేసిన హాస్టల్లో మరియు పాఠశాలలపై నివేదికలను సంబంధిత సంక్షేమ శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు అందిన నివేదికల పై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అత్యవసర అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలను హాస్టల్లో మరియు పాఠశాలలలోని పరిష్కరించాలన్నారు. కొన్ని హాస్టళ్లు మరియు పాఠశాలలలో ఆర్వో ప్లాంట్లు పనిచేయకపోతే వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్ల ఎన్నికలు ఏకగ్రీవం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 21 :** మంచిర్యాల జిల్లా జన్మభూమి నగర్, రామ్ చెరువు పోచమ్మ గుడి వద్ద మంచిర్యాల జిల్లా ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం రోజున ఏకగ్రీవం అయ్యాయి.నామినేషన్ లో భాగంగా ఒకే ఒక నామినేషన్ రావడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎలక్షన్ కమిటీ రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్ ప్రకటించడం జరిగింది.

జిల్లా అధ్యక్షులు అప్పాసు రాము,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరవేని తిరుపతి,జిల్లా కోశాధికారి: ముక్కెర శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించటం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమన్న,మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల సతీష్ కుమార్ గారు ప్రధాన కార్యదర్శి దేవి రవీందర్ కోశాధికారి శ్రీపతి రవి,జిల్లా సలహాదారులు లక్కీ మల్లికార్జున్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు రాజబాబు, ప్రధాన కార్యదర్శి పిన్నం శీను కోశాధికారి నలిగేటి గణేష్ మందమర్రి పట్టణ అధ్యక్షులు పసుల వెంకట స్వామి,ప్రధాన కార్యదర్శి అశోక్,కోశాధికారి బద్రి సతీష్,బెల్లంపల్లి అధ్యక్షులు ఆకుల వేణు,ప్రధాన కార్యదర్శి విజయ్,నస్పూర్ కోశాధికారి రాజా రమేష్ , మంచిర్యాల,జిల మాజీ ఉపాధ్యక్షులు జక్కుల రాజు,పట్టణ కుటుంబ భరోసా ఇంచార్జి నూనె సురేష్,మంచిర్యాల జిల్లా స్పోర్ట్స్ ఇన్చార్జి సుధాకర్ , పశువుల రవి,పవన్,విక్టర్ అశోక్,అనిధర్ గాండ్ల మహేష్,గొల్ల కమల్, సనా సతీష్ డ్రోన్ సీన్,దుంద్ర మహేందర్,ప్రాపర్టీ హరీష్, నిహారిక శ్రీనివాస్ శ్వేత శ్రీనివాస్,రామిడి సతీష్,అభి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కవిత్వ సంకలనానికి కవితల ఆహ్వానము



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 21 :** మహాకవి దాశరథి శతజయంతిని పురస్కరించుకొని అక్షయ సాహితి సంస్థ లక్షెట్టిపేట వారు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కవులు మాట్లాడుతూ...ఆయన సాహితీ సేవల్ని, పోరాట పటిమను కొనియాడారు. ముసలి నక్కకు రాచరికంబు దక్కునే యని గద్దించి ధిక్కారస్వరాన్ని వినిపించిన కృష్ణమాచార్యులను స్ఫూర్తిగా తీసుకొని కవులు, రచయితలు తమ రచనలను సృజించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...త్వరలో జిల్లా స్థాయి కవిత్వ సంకలనాన్ని తీసుకురానున్నామని చెప్పారు.సామాజిక అంశాలను స్పృశిస్తూ, పద్యం,గేయం,పాట, రుబాయిలు,గజళ్ళు, వచన కవిత్వం ఇలా ఏదేని కవితా ప్రక్రియలో కవిత్వాన్ని పంపవచ్చునని సూచించారు. కవితలను ఆగష్టు 15 వరకు ఈ వాట్సప్ నెంబర్లకు 9000983494 లేదా 9491533295 కి పంపవచ్చునని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు నూటెంకి రవీంద్ర, ప్రధాన కార్యదర్శి వేనంక చక్రవర్తి,సంయుక్త కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్,కవులు ఐ.వీ.సుబ్బాయమ్మ, లేదాళ్ళ రాజేశ్వరరావు, గుండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉంది

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 21:**జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో చదువుతున్న 2 విద్యార్థినిలు అస్వస్థతకు గురికావడంతో వారిని ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందిస్తున్నామని, వారి ఆరోగ్యం నిలకడగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి. తరుణి(8వ తరగతి) జ్వరంతో,బి.రేవతి (6వ తరగతి)టాన్సిలైటిస్ తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని,మీడియా ప్రతినిధులు సందర్శించినప్పుడు వైద్యులు ఈ విషయాన్ని నిర్ధారించారని,చికిత్స కొనసాగుతుందని, ఎ.టి.డి.ఓ.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి వెంట ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఈ విషయంపై కొంత మంది కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని,ఇలాంటి అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అధికార పార్టీ ఎమ్మెల్యేకే రక్షణ లేదు

సికింద్రాబాద్.. నగరంలోని అధికార పార్టీకి చెందిన దళిత ఎమ్మెల్యే కు రక్షణ లేకపోతే సామన్య ప్రజలకు ఎలా రక్షణ ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే కృశాంక్ ప్రశ్నించారు.

నిన్నరాత్రి దాడి జరిగితే ఇప్పటి వరకూ దాడి చేసిన వారిపై హత్యయత్నం కేసు ఎందుకు నమోదు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఇది కంటోన్మెంట్ ఎమ్మెల్యే తనకు మరింత భద్రత సిబ్బందిని పెంచుకోవడానికి ఆడిన డ్రామానా లేక నిజంగానే దాడి జరిగిందా అనేది పోలీసులు విచారాణ చేసి ప్రజలకు చెప్పాల్సిన అవసం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే 50 మంది దుండగులు దాడి చేశారు అని ఫిర్యాదు చేస్తే పోలీసులు మాత్రం ఆరు ద్విచక్రవాహనాలపై ఆరుగురిని అరెస్టు చేశారని చెప్పడం గమనార్హం అని తనకు సొంత పార్టీ నాయకులు, రౌడీషీటర్ తో ప్రాణభయం ఉందని నార్త్ జోన్ డీసీపీకి ఎమ్మెల్యే పిర్యాదు చేసినప్పటికి వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని క్రిశాంక్ ప్రశ్నించారు. ఓ రౌడి షీటర్ కు మంత్రి అండదండలు ఉన్నాయని చెబుతున్న ఎమ్మెల్యే ఆ మంత్రి ఎవ్వరో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తూ బ్యానర్లు వేస్తే వేసిన వారితో పాటు, ప్రిటింగ్ చేసిన వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. కాని ఒక ఎమ్మెల్యే పై దాడి చేసిన వారిపై ఎందుకు హత్యయత్నం కేసు నమోదు చేయలేదని, ఎమ్మెల్యే గన్ మెన్లను ఎందుకు అటాచ్ చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే డ్రామా ఆడుతున్నాడా లేకా పోలీసులు చెప్పింది తప్పా అని ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు తగిన విచారణ చేసి ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మరో నాలుగు అండర్ పాస్ బ్రిడ్జిలు

### నేషనల్ హైవే 161, రహదారిపై

### బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్రాన్ని కోరిన మంత్రి దామోదర రాజనర్సింహ

### సర్వేకు రానున్న నేషనల్ హైవే అథారిటీ అధికారులు



నూతనంగా అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటయ్యే స్థలం ఇదే

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 21, ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** నేషనల్ హైవే 161 జాతీయ రహదారిపై మరో నాలుగు, అండర్ పాస్ బ్రిడ్జిలు, ఏర్పాటు కానున్నాయి, ఈ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం, గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది, రోడ్డు ప్రమాదాల దృశ్య చౌరస్తాల వద్ద బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని, ఇప్పటికే స్థానిక మంత్రి, దామోదర్ రాజనర్సింహ, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రిని కలిసి కోరినట్లు తెలుస్తుంది, అకోలా-నాందేడ్ జాతీయ రహదారిని, ఇప్పటికే నాలుగు వరుసలుగా నిర్మాణం చేపట్టారు, ఈ నిర్మాణంలో చేపట్టిన అండర్ పాస్ బ్రిడ్జిలు, ఆయా గ్రామాలకు అనుకూలంగా నిర్మించకపోవడంతో, ప్రమాదాలకు ఆస్కారం ఉందని, భావించిన నేషనల్ హైవే అధికారులు, సర్వే చేపట్టి, నాలుగు అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించాలని, కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది, (హైవేపై ఏర్పాటు కానున్న నాలుగు బిడ్జిలు ఇక్కడే) నేషనల్ హైవే రహదారిపై చేపట్టే అండర్ పాస్ బ్రిడ్జిలు, చౌటకూర్,మండల పరిధిలోని శివంపేట,గ్రామ చౌరస్తా, మరో అండర్ పాస్ బ్రిడ్జి,తాడ్దాన్ పల్లి,( సింగూర్ చౌరస్తా ) వద్ద ఏర్పాటు కాగా, సుల్తాన్పూర్, సంగుపేట,చౌరస్తాల వద్ద, ఈ నూతన బ్రిడ్జిలను ఏర్పాటు నిర్మించబోతున్నారని తెలిసింది, ఒక్కొక్క అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు, సమీపం వద్ద వాహనాలకు అనుకూలంగా ఉండేలా, సర్వీస్ రోడ్డును కూడా నిర్మించబోతున్నారు, దీనికి సంబంధించి, ఈ బ్రిడ్జిల నిర్మాణం కోసం, ఈ నెల 23న, హైవే అథారిటీ అధికారులు సర్వే చేపట్టనున్నారు....

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### జిల్లాలో మొత్తం 14 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ

### సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు చంద్రంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ




**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 21(ప్రజాబలం ప్రతినిధి)**అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలో

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.సిరిసిల్ల పట్టణంలోని అర్హులైన 2610 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 4527 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు.

అన్నిటికి కీలకం

రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.జిల్లాలో నూతనంగా 14 వేల లబ్దిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఎం సివిల్ సప్లై రజిత, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ప్రక్షాళన నిలిచే పార్టీ వైఎస్ఆర్సిపి:

### ఆదిమూలపు సతీష్ సి.బెళగల్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడే పరిస్థితిలో లేదని, రాష్ట్రవ్యాప్తంగా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని కోడుమూరు వైయస్సార్సీపి ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. సోమవారం సి.బెళగల్ గ్రామ పంచాయతీ నందు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్ఆర్సిపి పార్టీ దేనని, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సూపర్ సిక్స్ పథకాలు నెరవేర్చామని ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన చేస్తుందని, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నా రాజకీయ గురువు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సారధ్యంలో ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తకు అండగా ఉంటానని, నా వెంట నడిచిన కార్యకర్తల చేయి విడవనని తెలిపారు. తనకు సహకరించిన ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటానని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో చోటు చేసుకున్న అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను బాబు ష్యూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజల పక్షాన నిలిచే పార్టీ వైఎస్ఆర్సిపి అని, అభివృద్ధి జరిగేది రాష్ట్రంలో ఒక వైఎస్ఆర్సిపి తోనే అని ఆయన తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు, ఏడాదికి మూడు సిలిండర్లు, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేస్తుందని, డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడని తెలిపారు. అనంతరం మాజీ ఏఎంసి డైరెక్టర్ ఎస్.ఎం భాష మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై దాడులు చేసి టిడిపి శ్రేణులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని, అందరి సహకారంతో రానున్న నాలుగు సంవత్సరాలలో మరల వైఎస్ఆర్సిపి విజయం సాధించి, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని తెలిపారు. గ్రామాలలో ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ ఎస్.ఎం భాష, సర్పంచులు పాండురంగన్న, ఇమ్మానియేల్, దస్తగిరి, వైస్ ఎంపీపీ రఘు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అనుబంధ నాయకులు నాగేశ్వర రెడ్డి, తులసి రెడ్డి, పులి రాజు, కోడుమూరు రైతు విభాగం అధ్యక్షుడు కంపాడు నరసింహులు, డాక్టర్ విన్ అధ్యక్షులు కో ఆప్షన్ మెంబర్ మొల్ల హారూన్, సి బెళగల్ మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు బొజ్జన్న, ఆర్టిఐ విభాగ అధ్యక్షులు నాగేష్, భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి పథకానికి రేషన్ కార్డు కీలకం.

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

## వీర్నపల్లి మండలంలోని లబ్ధిదారులకు, రేషన్ కార్డుల పంపిణీ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, వీర్నపల్లి, ( ప్రజాబలం ),** ప్రతి పథకం అమలులో రేషన్ కార్డు అత్యంత కీలకమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.

వీర్నపల్లి రైతు వేదికలో వీర్నపల్లి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను కలెక్టర్, ప్రజా ప్రతినిధులు కలిసి సోమవారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీర్నపల్లి మండలంలోని అర్హులైన 329 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డులో మొత్తం 975 మందిని అదనంగా చేర్చమని వెల్లడించారు. రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంటు కనెక్షన్, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, బియ్యం సివిల్ సప్లై రజిత, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్ లో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ.

## తాసిల్దార్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ముస్తాబాద్, ( ప్రజాబలం),** సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పరిశీలించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో కొనసాగుతున్న తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ.

ముస్తాబాద్ మండల కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పలువురు మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ముస్తాబాద్ లోని రైతు వేదికలో దాదాపు 28 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యాడు. ఈ సందర్భంగా



మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. మహిళలు కుట్టుమిషన్లు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా వృద్ధుల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్ పర్సన్ తలారి రాణి, తాసిల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు అరెస్టులను తక్షణమే ఆపాలి

## మిథున్ రెడ్డి అరెస్టు అక్రమం.

## వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ .

తుగ్గలి: కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎంపిక చేసుకొని కక్ష సాధింపుకు గురి చేస్తుందని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్సీపీ నాయకులను ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టు,లేని లిక్కర్ స్కామ్ ను సృష్టించి అరెస్టులను చేస్తున్నారని ఆరోపించారు.ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేధింపులు గురి చేస్తున్నారన్నారు.ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోమని హెచ్చరించారు.ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతామని తెలిపారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని,అధికారులు శాశ్వతం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వంలో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు అండగా ఉంటారని తెలిపారు. అనవసరమైన కేసులు పెట్టి మానసికంగా ఇబ్బంది పెట్టాలని చూడడం సరైనది కాదని జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ తెలియజేశారు.

# వేములవాడ అర్బన్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వేములవాడ అర్బన్ మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలు, సర్పంచ్ స్థానాలు, జెడ్పిటిసి పీఠం గెలవాలని, కార్యకర్తలకు అండగా వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఉంటారని, గత బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిని కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరించాలని, అలాగే వ్యవసాయ రంగానికి జరిగిన అభివృద్ధిని రైతులకు తెలియజేప్పాలని, ఈ సమావేశంలో కార్యకర్తలను కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో అర్బన్ పార్టీ సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ జెడ్పిటిసి మేకల రవి, మాజీ ఎంపీపీ బూర వజ్రమ్మ – బాబు, వైస్ ఎంపీపీ ఆర్ సి రావు, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటేష్, భాస్కర్, అంజి, నవీన్ రావ్, గణేష్, కిరణ్, సత్తయ్య, వేణు, శ్రీనివాస్, వెంకటేష్, రాజయ్య, అభిమన్యు, సందీప్ రెడ్డి, రాజు రెడ్డి, శ్రీనివాస్, రాజేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు 4 లక్షల 30 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్ గా మారిందన్నరు. వైద్య ఆరోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయలకు పెంచి, ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసిల ద్వారా ఇప్పటివరకు 20 కోట్ల రూపాయలకు పైగా మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వేములవాడ బ్రాహ్మణ నిత్యాన్న సత్రం వద్ద బోరు మోటర్ కు ఎంపీ నిధుల మంజూరు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని బ్రాహ్మణ నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అన్నదాన భవనానికి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ నిధుల నుండి బోరు మోటర్ పనులు ప్రారంభమయ్యాయి. భవన నిర్మాణానికి నిధులు అవసరం ఉండగా, బ్రాహ్మణ నిత్యాన్న సత్రం సభ్యులు మరియు బిజెపి పట్టణ శాఖ నాయకులు బండి సంజయ్ ని కలిసి బోరు మోటర్ కు అభ్యర్థించగానే వెంటనే స్పందించి బండి సంజయ్ కుమార్ ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్స్ జారీ చేశారు. అంతేకాకుండా, బోరింగ్ వేసి మోటార్ అమర్చే బాధ్యతను కూడా స్వీకరించిన బండి సంజయ్ ఇచ్చిన మాట మేరకు సోమవారం రోజున భూమి పూజ అనంతరం బోరు వేయడం పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రతాప రామకృష్ణ, పూజా కార్యక్రమాలు నిర్వహించి, బోరింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, బ్రాహ్మణ సత్రం సభ్యులు, బిజెపి పట్టణ శాఖ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా నూనె మల్లేశం యాదవ్ నియామకం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కోనరావుపేట మండలం, వట్టి మల్ల – గొల్లపల్లి గ్రామానికి చెంది నూనె మల్లేష్ యాదవ్ ను నియమిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణం అమల్లోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి నూనె మల్లేశం యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి, రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెంట అజయ్, జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల ఐక్యత, అభ్యున్నతికి పాటుపడి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# వేములవాడలో ఘనంగా భీమ్ ఆర్మీ 10 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత, బడుగు, బలహీనవర్గాలం ఏకమవుదాం.

## భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్.




**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ పట్టణ కేంద్రంలో భీమ్ ఆర్మీ పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం ఉత్తరాది రాష్ట్రాలలో అగ్రవర్ణాలు, దళిత సమాజంపై చేస్తున్న ఆధిపత్య ఆగడాలకు వ్యతిరేకంగా ఆనాటి న్యాయ విద్యార్థులైన చంద్రశేఖర్ ఆజాద్, వినయ్ రతన్ సింగ్, సతీష్ కుమార్ కలిసి 2015 జూలై 21 న ఏర్పాటు చేసి దేశంలో అట్టడుగు వర్గాలను, బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి, వారికి జరిగే అన్యాయాలపై పోరాటాలకు సిద్ధమయ్యారని అన్నారు. మహాత్మ పూలే, పెరియార్, అంబేద్కర్, కాన్షిరాం లాంటి మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ వారి ఆలోచన విధానంలో బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ వారిని సంఘటితం చేస్తూ దేశంలో నేటికీ దళిత బహుజన వర్గాలపై, రైతుల పైన ఎక్కడ అన్యాయం జరిగిన వారికి అండగా భీమ్ ఆర్మీ నిలబడుతూ వస్తుందని అన్నారు. ఈ 10 సంవత్సరాల కాలంలో ప్రజావ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత భీమ్ ఆర్మీ ది అన్నారు. నేటి యువత భీమ్ ఆర్మీ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని అగ్రవర్ణ కులాల ఆధిపత్య ధోరణిపై, విద్య, వైద్య, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం అవ్వాలని అన్నారు. అలాగే రానున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో చదువుకున్న యువత, బడుగు, బలహీన వర్గాలు, బహుజన సమాజం ఆధిపత్య పాలకులకు లొంగకుండా ఐక్యమవుతూ, వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికేలా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో లో నిలబడి గెలవాలని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో భీమ్ ఆర్మీ పోటీ చేస్తుందని అన్నారు. భీమ్ ఆర్మీ చేస్తున్న పోరాటాలకు బహుజన యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, వినయ్, రాజు, ప్రశాంత్, నాగరాజు, గోపి, విజయ్, సతీష్, మధు, అరుణ్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఎంపీ నిధుల నుండి 3 బోరు బావులు మంజూరు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ వేములవాడ మండలంలోని పలు గ్రామాలలో నీటి కొరత సమస్య గురించి చెప్పిన వెంటనే సానుకూలంగా స్పందించి మూడు బోరు బావులను మంజూరు చేయడం జరిగిందని, వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండలంలోని జయవరం, నాగయ్య పల్లి ( పోశెట్టిపల్లి ), నూకలమర్రి గ్రామాలకు బోరు బావులను మంజూరు చేయగా సోమవారం రోజున జయవరం, పోశెట్టి పల్లి గ్రామాలలో బోరు బావి తవ్వకం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. గతంలో వేములవాడ రూరల్ మండల అభివృద్ధి కొరకు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల కింద ఒక కోటి నాలుగు లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ గుర్తు చేశారు. ఈ నిధుల మంజూరు కి సహకరించిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపికి, వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావుకు, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, భూత అధ్యక్షుల పంచెర్పుల మహేష్, సాగర్ల నరేష్, సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్, తూము రమేష్, సండే సారి శ్రీనివాస్, ఎంట్రాల బాబురావు, ఏంట్రాల నవీన్, సారా నరసయ్య, ఎంద్ర్యాల రాజశేఖర్, నేరెళ్ల మహేష్, ఏంట్రాల కిరణ్, కాతు బండ రాంప్రసాద్, జంగిటి కృష్ణ, చింతపంంటి మల్లేశం, గోపు నరసయ్య, గోపు మల్లేశం, గోపు శ్రీనివాస్, సుంకరి మల్లేశం, సంక సత్తయ్య, తోట రామస్వామి, చల్ల రమేష్, గోపు రమేష్, గోపు విజయ్, గోపు వెంకటేష్, సుంక మల్లికార్జున్, సుంక దివాకర్, చింతపండు ప్రకాష్, బిజెపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియు ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం

పిడుగురాళ్ల, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పిడుగురాళ్ల అంగన్వాడి ప్రాజెక్టు ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం సూపర్వైజర్ల నాగమణి , వెంకటలక్ష్మి కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కార్యదర్శి డి శాంతమైన మాట్లాడుతూ, అంగన్వాడీలకు పనిచేయని ఫోన్లు ఇవ్వడం వలన సిగ్నల్ అందక ఇబ్బందులు పడుతున్నాము. రకరకాల యాప్ లు ఉండడం వలన ఇబ్బందులు పడుతున్నారని ,అన్ని యాప్లు కలిసి ఒకే యాప్ గా చేయాలని ,పనిచేయని ఫోన్లు తీసుకొని వాటి స్థానంలో 5 జి ట్యాబులు ఇవ్వాలని, వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల లోపల పిల్లల్ని అంగన్వాడి సెంటర్లో చేర్పించే విధంగా ప్రభుత్వ జీవో ఇవ్వాలని పెండింగ్లో ఉన్న కాన్వెంట్ బిల్లు ఇవ్వాలని ఎలాంటి నిబంధన లేకుండా అంగన్వాడీలందరూ తల్లికి వందనం అమలు చేయాలని , ఉచిత గ్యాస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు రాధిక, పద్మ ,సువర్ణ రాణి, జయకుమారి, విజయ రాణి, నాగమణి ,వరలక్ష్మి, శాంతకుమారి, జయ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా...ఏవో రవి

మద్దికేర: రైతుల ప్రస్తుత సాగుకు అవసరమగు యూరియా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉందని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ యూరియా కావలసిన రైతులు తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన తెలియజేశారు. సోమవారం రోజున మండల పరిధిలోని గల పెరవలి, అగ్రహారం మరియు మద్దికేర రైతు సేవ కేంద్రం-2 ల యందు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. యూరియా కావలసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు భోజరాజు,ప్రవళిక మరియు ఎంపీఈఓ మాధవి లత,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలపై సర్కార్ అప్రమత్తం జిల్లా కలెక్టర్లతో సీఎం సమీక్ష, అత్యవసర చర్యలకు ఆదేశం

## హైదరాబాద్ నగరంలో 150 బృందాలు




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 21:** వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉంటూ అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

సోమవారం సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువ నమోదైనా, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉంటూ, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలన్నారు.గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు




తీసుకోవాలన్నారు. అదేవిధంగా పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని,కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలి 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని, స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్న వారి చర్యలు తీసుకోవాలన్నారు. కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని, గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని, సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని, రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లురాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఒ హరిప్రియ, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, సిపిఒ శేఖర్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి మూల వాగులో తాత్కాలిక రోడ్డు తెగిపోవడంతో, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు.

## ప్రమాదాల నివారణకు కోనరావుపేట ఎస్సై ప్రత్యేక చర్యలు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి - నిజామాబాద్ రహదారిలో మూల వాగు పై ఉన్న రోడ్డు భారీ వర్షాల కారణంగా తెగిపోవడంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. ప్రమాదాన్ని గుర్తించిన కోనరావుపేట ఎస్సై కే.ప్రశాంత్ రెడ్డి సోమవారం రోజున సంఘటన స్థలానికి చేరుకొని, ప్రయాణికులకు ప్రమాదాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు.

తెగిపోయిన రోడ్డు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, మూల వాగు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ సిబ్బందిని నియమించారు.ఆ మార్గంలో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించి, ప్రజలకు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. స్థానిక ప్రజలకు తాత్కాలికమార్గాలపై సమాచారం ఇచ్చి, వాహనదారులను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం తాత్కాలికంగా మార్గాన్ని మూసివేసినట్లుగా అధికారులు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టే వరకు ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత మా తొలి ప్రాధాన్యత, ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో తక్షణ చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com